
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 06, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు

## క్రికెట్ క్రీడాకారిణి త్రిషకు రాష్ట్ర ప్రభుత్వ సత్కారం

-రూ.కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

-అంతర్జాతీయ క్రికెట్ క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించిన సీఎం

-త్రిషకు దక్కిన గౌరవం పట్ల భద్రాద్రి వాసుల్లో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు

16వ పేజీలో...




**ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుంది. ఎట్టకేలకు కులగనన సర్వే నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించింది. రాజకీయరంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్ద కాలంగా బీసీలు పోరాటం చేస్తున్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ పదవులకు పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ సముచిత ప్రాధాన్యత కల్పించడం లేదని బీసీలు ఆందోళన చేపట్టారు. వివిధ పార్టీలలోని బీసీలంతా ఐక్యమై ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ కులగనన చేసి తీరుతామని ఇచ్చిన హామీ ని నిలుపుకున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సముచిత.. ప్రాధాన్యత

కుల గణన చారిత్రాత్మక మంటున్న కాంగ్రెస్ శ్రేణులు

రాష్ట్రంలో బీసీలు 56 శాతం

ఫలించిన బీసీల ఐక్యతారాగం

ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

## బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ నిర్ణయం

అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, బిజెపి బీసీలకు 42 సీట్లు ఇస్తామని హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవుతుందో



2వ పేజీలో...



2వ పేజీలో...

# ప్రణాళికతో చదివి.. విజయం సాధించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి

జీవితంలో సులభంగా ఏది రాదు..

వచ్చినా మన దగ్గర ఉండదు

10వ తరగతి విద్యార్థుల మోటివేషన్ తరగతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త : జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా

పాల్వంచ, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



6వ పేజీలో...

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పాల్వంచ సీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

## 10 తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత అవ్వాలి

-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్



8వ పేజీలో...

## స్థానిక ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవుతుందో వేచి చూడాలి. సర్వే ప్రకారం రాష్ట్రంలో 56. 33 బీసీలు ఉన్నట్లు తేల్చారు. ఉన్న జనాభాలో సగభాగానికి పైగా బీసీలు ఉండటంతో కాంగ్రెస్ కూడా ఎన్నికలలో సరి అయిన ప్రాధాన్యత కల్పించేందుకు అడుగులు వేస్తుంది. జరగబోయే స్థానిక సమరంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రకారం సీట్లు కేటాయించకపోతే నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ముందు చూపుతో 42 శాతం సీట్లు ఇస్తామని తేల్చి చెప్పింది. చట్టపరంగా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. పార్టీ పరంగా ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు ఇస్తారు జరగబోయే రాజకీయ పరిణామాలను గమనించాల్సిందే. కుల గణన జరగాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటులో డిమాండ్ చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వము కుల గణన చేసి దేశ స్థాయిలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. 2014లో బీసీ జనాభా 51 శాతం ఉండగా సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ప్రస్తుతం బీసీ జనాభా 56.33 శాతానికి చేరుకుంది. ప్రతి సంవత్సరం బీసీ జనాభా పెరుగుతుంది. ఎస్సీలు 17.43 ఉండగా ఎస్టీలు 10.45 ఉన్నారు. బీసీలు 46.25 ఉండగా బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అంతా కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా 56.33 ఉన్నట్లు కుల గణనసర్వే నివేదిక తేల్చి చెప్పింది. దేశంలో 1931లో జరిగిన కులగణనవివరిది. ఆ తర్వాత నిర్వహించలేదు. బిసి ఎస్సి ఎస్టి బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరిచేందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టి సంవత్సర కాలంలో పూర్తిగా వించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత బీసీలకు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. బలహీన వర్గాలు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికలను రూపొందించి అమలు చేసే నిమిత్తం ఈ సర్వేను చేపట్టారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వారికి కూడా అందనున్నాయి. రాష్ట్రంలో 2024 నవంబర్ 6న సర్వే ప్రారంభించి అదే సంవత్సరం డిసెంబర్ 25 న పూర్తి చేశారు. అన్ని వర్గాల అభిప్రాయాలతో సర్వేను శాస్త్రీయమైన పద్ధతిలో చేశారు. ఏది ఏమైనప్పటికీ సర్వే తో బీసీలకు వివిధ రంగాలలో మరింత ప్రాధాన్యత పెరగనుంది. తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని బీసీలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు కూడా ఐక్యతతో తమ సత్తా చూపిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ఉంది ఆదిపత్యాన్ని చాటుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహారించనున్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈనెల 15 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల హీట్ పెరుగుతుంది. రిజర్వేషన్లు తేలాల్సి ఉంది.

## ప్రణాళికతో చదివి విజయం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మంచిదని, భయం అనేది సర్వ సాధారణ మని, ప్రతి మనిషికి భయం ఉంటుందని, సమయంతో భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు. మనకు జీవితంలో ఏది సులభం కాదని, శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలని, ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని, పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని, జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు.రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్, చిప్స్ తిన వద్దని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు. మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని, లేని వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని, మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని, ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని, మన పనిని మనం జాగ్రత్తగా, సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని, మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని, గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు.

విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని, జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్ ను పెంచుకోవాలని, మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:




విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎప్పటి కప్పుడు నైపుణ్యాలకు పదును పెట్టడం ద్వారా తమ కెరియర్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సి. ఎస్.ఆర్ బాక్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సదస్సులో సంస్థ ప్రతినిధితో అవగాహనా ఒప్పందం తో పాటు విద్యార్థులకు ఓరియంటేషన్ అందించారు. గత 9 సంవత్సరాలుగా జరుగుతున్న సంస్థ కార్యక్రమాలను తెలపడంతో పాటు విద్యార్థులకు సంస్థ అందించే శిక్షణ విధానాన్ని వివరించారు. తమ విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను ఉచితంగా అందించగలమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వ్యాపించి ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ ఖమ్మంలో తమ కళాశాలకు అవకాశం అందించటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని నైపుణ్యాభివృద్ధి చెందాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.జి. రాజ్ కుమార్ సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ సీనియర్ ఎంగేజ్ మెంట్ అసోసియేట్ రాజగోపాల్ నాయుడుతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, హెచ్.ఓ.డి.లు అమిత్ బిదాజ్, స్ఫూర్తి, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీలో టన్ను కండక్టర్ వైరు స్వాధీనం

### మూడున్నర లక్షలు నగదు పట్టివేత

### ఐదుగురు దొంగలపై కేసు నమోదు

### చాకచక్యంగా వ్యవహరించిన సీఐ భాను ప్రకాష్

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్త ఆదేశాల మేరకు బుధవారం నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. నగర ఏసీపి ఎస్.వి రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాలు తనిఖీలో ఒక టన్ను కండక్టర్ వైరు సుమారు మూడున్నర లక్షల నగదు పట్టుకున్నారు సర్కిల్ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి దొంగతనాలకు అలవాటు పడిన నేరస్తులు వెంకన్న రేగుల చేలక గ్రామవాసిగా గుర్తించారు వారిలో మరో ఇద్దరు బాల నేరస్తులు కూడా బేరింగ్ నెంబర్ ఏపీ 31 టీసి 67 99 బొలెరో వాహనంలో ఖానాపురం ఇండస్ట్రియల్ ఏరియాలోని ఈ దొంగతనాలు జరిగినట్లు తెలుస్తుంది శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ సివిల్ కాంట్రాక్టర్ గోదాం రామజ్యోతి ఇంజనీరింగ్ వర్క్స్ కొలిపాక ఫంక్షన్ హాల్ దగ్గర ట్రాక్టర్ మెకానిక్ తనిఖీలు బయటపడింది మెకానిక్ షెడ్ ఆటో వర్క్ షాప్ నందు ఇనుప సామాన్లు కండక్టర్ వైర్లు కొనిజర్ల మండలంలోని లింగాల బంజర గ్రామానికి చెందిన గొర్ల దొడ్డిలో 10 గొర్రెలను సైతం దొంగిలించినట్లు అంగీకరించారు అశోక్ నాగేంద్ర రాము సుమంత్ వారితో కలిసి దొంగతనం చేసినట్లు పోలీసులు సమక్షంలో ఒప్పుకున్నారు వారందరినీ అదుపులో తీసుకొని వారి వద్ద నుండి బొలెరో వాహనం కండక్టర్ వైరు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు ఈ తనిఖీలో పోలీసులు మొత్తం 500 గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అదనపు కట్నం కోసం భార్యను చంపిన కేసులో జీవిత ఖైదు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ముదిగొండ మండలం బాణాపురం తండా కు చెందిన తేజావత్ ఉపేద్ర నాయక్ (29), తేజావత్ పద్మా (50) లకు అదనపు కట్నం కోసం భార్యను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ బుధవారం తీర్పు చెప్పారు. భూక్య కాళియా కధనం ప్రకారం నా కుతురినితేజావత్ ఉపేంద్ర నాయిక్ తో 1852017నాడు పెళ్లి చేసినాము. వారికి కూతురు పుట్టగానే అదనపు కట్నం కోసం నా కూతురిని మానసికంగా, క్రూరంగా కొట్టి చంపినారని ముదిగొండ పోలీసులు కు 1322020 పోలీసులు కు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి నిందితులను మొత్తం 5 గురు అరెస్టు చేసి కేసు ను విచారించి కోర్టులోచార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి ఏ1, ఏ2 పైనా నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. మిగితా నిందుతలపై నేరం రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషులుగా ప్రకటించినారు. ప్రాసిక్యూషన్ తరపున ప్రాసిక్యూటర్ ఏ. శంకర్, లైజన్ ఆఫీసర్ డి. నాగేశ్వర్రావు, హోమ్ గార్డ్ ఎస్. డి. యూసఫ్ లు సహకరించారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం

**మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్**

వైరా,ఫిబ్రవరి05,(ప్రభాతవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బానోతు మదన్‌లాల్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కెసిఆర్, కెటిఆర్ ప్రజలు కోరుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేకపోతున్నా వలన విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందని అన్నారు. అదేవిధంగా



మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆరాధ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే భవిష్యత్ అంతా మనదేనని, వైరా నియోజకవర్గంలో పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలని ఎంపిటిసి, జెడ్పిటిసి సర్పంచ్‌లుగా బరిలో నిలిచే అభ్యర్థులు ప్రజలతో మమేకం కావాలన్నారు. వారి సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. నాకు అధికారం ఉన్న లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా ఏ సమస్య అయినా పరిష్కరిస్తా అని అన్నారు.

# సీతారాములుకు ఘన సన్మానం

వైరా,ఫిబ్రవరి05,(ప్రభాతవార్త): వైరా గాంధినగర్‌లోని శ్రీసాయి గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ముళ్ళపాటి సీతారాములు దంపతులను కమిటీ ఆధ్వర్యనయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మా కమిటీ సభ్యుడు ముళ్ళపాటి సీతారాములు వార్డు మెంబర్‌గా, ఎంపిటిసిగా, మున్సిపాలిటీ కౌన్సిలర్, వైస్ చైర్మన్‌గా వైరా ప్రాంతానికి సేవలందించారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు



అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ నేను ముందుగా సాయి గజానన ఉతనసవ కమిటీ సభ్యుడైనందుకు గర్వపడుతున్నానని, ఆ గణనాధుని ఆశీస్సులతో వైరా ప్రాంతానికి సేవ చేసే అదృష్టం నాకు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూరుకొండ శ్రీనివాసరావు, ముళ్ళపాటి రంగారావు, కొమిరిశెట్టి శ్రీధర్, వేమిరెడినడ రామశేషారెడ్డి, వెలిశెట్టి నర్సింహరావు, గోపిశెట్టి నర్సింహారావు, పోలూరు సనత్‌కుమార్, చేదే సుధాకర్, ముటుక్కల రాజేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, పాటి రామచంద్రయ్య, వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, నాళ్ళ గంగాధర్‌రావు, రాయల ప్రసాదరావు, నంబూరు శ్రీనివాసరావు, రాయల కాంత్, కటకం శివకృష్ణ, నాళ్ళ మణికంఠ, గోంగూర శ్రీనివాసరావు, మహిళా కమిటీ సభ్యులు కొమిరిశెట్టి పుష్పావతి, ముళ్ళపాటి అనిత, విజయలక్ష్మి, వెలిశెట్టి అపర్ణ, నాళ్ళ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండించాలి

ములకలపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్లచట్టాలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మూడు వ్యవసాయ చట్టాలు రద్దుచేయాలని, లేబర్‌కోడ్‌లను ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌లతో ఎస్‌కెఎం పిలుపులో భాగంగా మండల కేంద్రం ములకలపల్లిలో వామపక్షా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి చట్టాల వలన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పొట్టకొడుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు, బడా కార్పొరేట్ వధానాలకు పనిచేసే ఈ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు కార్మిక చట్టాలు రద్దయ్యే వరకూ ఉద్యమాలు పోరాటాలు నిర్వమించాలని కోరారు. దేశ రైతాంగానికి అన్యాయం చేసే విధంగా ఉన్న వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ చట్టాలు రైతులకు కార్మికులకు మెడలో ఉరితాడుల మారతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజా సంఘాల నాయకులు కుంజా కృష్ణ, రమేష్, ఎండి యూసఫ్, కోర్స రామకృష్ణ, గొగ్గల ఆదినారాయణ, ఎర్రగొర్ల రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, గోపగాని లక్ష్మినర్సయ్య, తేజావత్ జగ్గు, నకిరికింటి నాగేశ్వరావు, బుగ్గ వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముసలిమడుగు గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర పిఆర్ కమీషనర్





వైరా,ఫిబ్రవరి05,(ప్రభాతవార్త): వైరా మండలంలోని ముసలిమడుగు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీజానా అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటలు, విద్యార్థులకు భోజనం ఎలా పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యలు ఉండకూడదని ఆదేశించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి కమీషనర్ శ్రీజానా భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశ్యాల మేరకు గురుకుల పాఠశాల లోనే కమీషనర్ శ్రీజానా బస చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో దీక్షా రైనా, డిపివో ఆశలత, డిఎల్‌పివో రాంబాబు, ఎంపిడివో సరస్వతి, ఎంపివో జ్యోత్స్న, ప్రిన్సిపాల్ మాధవిలత, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రతీరోజు అరెస్టులు ఏంది...

## - బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 5 - (ప్రభాతవార్త):



ప్రతిరోజు ఈ అరెస్టులేందని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శేషాద్రి వినోద్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావులను బుధవారం తెల్లవారు జామున లక్ష్మీదేవిపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలందరూ వ్యతిరేకంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రశ్నిస్తున్న తమను చేయదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## గుండె పోటుతో సీనియర్ ఎలక్ట్రీషన్ మృతి

చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన సీనియర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోము వెంకటాచారి (60) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.. సోము వెంకటాచారి మండలం ప్రజలకు సుపరిచితుడు మండలంలో ఎక్కడ ఎలక్ట్రిషన్ పని ఉన్న సైకిల్ మీద వెళ్లి తక్షణమే సమస్యను పరిష్కరించేవాడు. మృతుడికి భార్య నాగేశ్వరమ్మ , ఇద్దరు సంతానం ఉన్నారు. వెంకటాచారి కి మండల ప్రైవేటు ఎలక్ట్రిషన్ సంఘం నాయకులు నివాళులర్పించి సంఘం తరపున ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆసిఫ్ రూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇవాళ అర్పించిన వారిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కొడకండ్ల వెంకటరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, దారా వెంకటేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, మేడ మోహన్ రావు, నరుకుల్ల వాసు, సూర వెంకటేశ్వర్లు, నరకుల్ల అప్పాజీ, మెకానిక్ చారి, మల్లెం వెంకటేశ్వర్లు, నరుకుల్ల భద్రయ్య, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు ఇస్లావత్ వీరన్న, తదితరులు పాల్గొని ఇవ్వాలనిపించారు.

## పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు

కల్లూరు, ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త

కల్లూరు మండలం గనియతండా గ్రామ సమీపాన గల ఎన్ఎస్‌పి కాలువ సమీపంలో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీస్‌లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న వారిని ఎస్సై హరిత అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 9,040ల నగదు, ప్లేయింగ్ కార్డ్స్, టివిఎస్ ఎక్స్ ఎల్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. జూదాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్

ములకలపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):



మండలంలోని వికె రామవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను అధికారులు బుధవారం సీజ్ చేశారు. కొత్తూరులో అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నాయని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు గిర్దావర్ బదావత్ భద్రు తనిఖీ చేసి పరిశీలించారు. 25ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వలను గుర్తించి తహశీల్దార్ పుల్లారావుకు సమాచారం అందించారు. తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి అట్టి ఇసుకను సీజ్ చేశారు. అనంతరం ఇసుకను 3 లారీల ద్వారా తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసిన, అక్రమంగా ఇసుక నిల్వలు ఉంచినా మాకు సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇకపై అక్రమ రవాణా విషయంపై నిరంతరం దాడులు చేస్తామని పేర్కొన్నారు.




## శాంతి భద్రతల రక్షణలో రాజీ పడేది లేదు

**-సీఐ బరపాటి రమేష్**

*భద్రాచలంటౌన్/క్రైం, ప్రభాతవార్త :*



శాంతి భద్రతలు కాపాడే విషయంలో రాజీ పడే అంశమే లేదని సీఐ బరపాటి రమేష్ అన్నారు. భద్రాచలం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉన్నటువంటి భద్రాచలంలో పనిచేయడం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఉమ్మడి జిల్లాపై గతంలో పనిచేసిన అనుభవం ఉందని, అనంతరం కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పనిచేశానని, మళ్లీ తిరిగి ఖమ్మం జిల్లాకే బదిలీపై వచ్చానని తెలియజేశారు. భద్రాచలంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ విషయంలో పాత్రికేయుల సహకారం కావాలన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలు కుటీర పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి చెందాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మహిళలందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలోని గిరిజన చిక్కి యూనిట్ ను పరిశీలించి, పల్లి పట్టి తయారు చేసే విధానాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టునే ఖాళీగా ఉండే గిరిజన మహిళలు ఏడుగురు రూ.24 లక్షల సబ్సిడీతో రూ.40 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న గిరిజన చిక్కి యూనిట్ను మహిళలందరూ సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుగాని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. మహిళలు చిక్కి యూనిట్ ను నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి రూ.40 లక్షల యూనిట్ కాస్ట్ తో గిరిజన చిక్కి యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన తినుబండారాలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్ముకాలు జరుపుకొని లబ్ది పొందాలని అన్నారు. ముడి సరుకులు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల పల్లి పట్టిని తయారుచేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలని అన్నారు. గిరిజన చిక్కి యూనిట్ నెలకొల్పుటకు 40 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా రూ.24 లక్షలు సబ్సిడీ మరియు 12 లక్షలు బ్యాంకు రుణము నాలుగు లక్షలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ తో యూనిట్ను ఏర్పాటు చేసుకున్నారు.మని మహిళలు పిఒకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ టి డి ఒ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, యూనిట్ మహిళలు అర్చన, గంగ , నర్సి రత్నం, రాజమ్మ, నాగేశ్వరరావు, కార్తీక్, రవి పాల్గొన్నారు.

# విద్య రంగాన్ని సంక్షోభం లోకి నెడుతున్న ప్రభుత్వాలు

**-పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**

**-భద్రాచలంలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సందర్భంగా భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లు మాట్లాడుతూ.. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వవిద్య రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్, జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు విరుద్ధంగా, వివిధ రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తికి దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నదని తెలిపారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంకుపడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10 ,రాష్ట్ర బడ్జెట్లో 30 నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటి పృథ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంపన్నులకు దోచి పెట్టే బడ్జెట్

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిఐటియు,ఐద్వా,వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలోభద్రాచలంలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఐద్వా జిల్లాఅధ్యక్షురాలు డి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులుకె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకుమహిళలకు,సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. సంపన్న వర్గాలకు, పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్ గా ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు.ప్రజలకొనుగోలుశక్తిపంచేప్రతిపాదనలు బడ్జెట్ లోలేవనిపెర్కొన్నారు. దేశ సంపదనంతా కార్పోరేట్లకు దోశ పెట్టె విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం, నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిందని ఈ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బిజెపి విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ ను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పనిగంటలుపెంచి పెట్టుబడిదారులకు లాభాలుపెంచే చర్యలనుబడ్జెట్ లోప్రతిపాదించటం దుర్మార్గమైన చర్యగానాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యంబినర్సా రెడ్డి,వ్యవసాయకార్మికసంఘం నాయకులు గద్దం స్వామి,ఐద్వానాయకురాళ్ళు యు.జ్యోతి,జి.జ్యోతి,కెవిపియస్ నాయకులు కోరాడ శ్రీను సిఐటియునాయకులువేణు, అజయ్, రాయల.రాములు,యంవి.యస్ నారయణ,గజ్జలరాజు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదిపై కేసు నమోదు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఓ న్యాయవాదిపై కేసు నమోదు అయిన ఘటన బుధవారం చవి చూసింది. ఒక మహిళ తన భర్తతో కుటుంబ వివాదాల కారణంగా ఒంటరిగా జీవిస్తూ తన భర్తపై చట్టపరంగా పోరాడేందుకు న్యాయవాది భరణి వెంకట కార్తీక్ను ఆశ్రయించగా న్యాయం జరిగే విధంగా చూస్తానని, అదేవిధంగా పెండ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా లోబర్చుకుని మోసం చేశాడని ఒక మహిళ స్థానిక పోలీసు స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొని ఉంది. ఈ నేపథ్యంలో గర్భం దాల్చగా పెళ్ళి గురించి ప్రస్తావిస్తే నిరాకరించి బెదిరించాడని, గర్భస్రావం చేసుకోవాలని, లేనిపక్షంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడని, ఈ పరిణామాల్లో పోలీసు స్టేషన్ను ఆశ్రయించానని పేర్కొంది. దీంతో పట్టణ ఎస్సై విజయలక్ష్మి న్యాయవాది భరణి వెంకట కార్తీక్ పై బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 69కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉండగా గాలిస్తున్నారు.

## కేంద్రం తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలి

**-రైతు , కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగం లో ఎరువుల సబ్సిడీ రూ.4 వేల కోట్ల రూపాయలు,ఫసల్ భీమా కురూ.3 వేల కోట్లల కోత పడిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ అన్నారు. బుధవారం ములకపాడు సెంటర్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మర్మం సమ్మక్క, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రంగయ్య, వీరస్వామి, ఎండి బేగ్, సిఐటియు నాయకురాలు కోర్స చిలకమ్మా, కల్లూరి శ్రీను, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, కారం వెంకటేశ్వర్లు, కల్లూరి చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీఎంకు మెమోరాండం అందజేసిన ఏఐటీయూసీ



*రుద్రంపూర్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కి ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి కమిటీ తరఫున మెమోరడం ఇవ్వడం జరిగింది. కొత్తగూడెం ఏరియాలో వీకే ఓసి వస్తదని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశ మిగిలిందని, వీకే ఓసీని ప్రైవేటుకు ఇవ్వాలని మేనేజ్మెంట్ వారు నిర్ణయించడం అయినదని తెలిసిన వెంటనే ఏఐటీయూసీ యూనియన్ దీనిని వ్యతిరేకించింది. 2003 కోయగూడెంలో జరిగిన సమ్మెతో సింగరేణి మేనేజ్మెంట్, ఏఐటీయూసీతో ఒప్పందం కుదిరింది ఆ ఒప్పందంలో మట్టి తీసే పనులు ప్రైవేటు వ్యక్తులతో తీసి బొగ్గు తీసే పనులను సింగరేణి కార్మికులచే తీయాలని నిర్ణయించడం జరిగింది. వీకే ఓసిని కూడా ఆ ఒప్పందం ప్రకారంగా ఓబీని ప్రైవేట్‌తో తీసి కోల్ ను సింగరేణి కార్మికులచే తీయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జునరావు, సెంట్రల్ ఆర్గనైజర్ వీరస్వామి, ఏరియా జాయింట్ సెక్రెటరీ జై.గట్టయ్య, మైనింగ్ ఇంచార్జి టి. శేషగిరిరావు, సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సుధాకర్, గుమ్మడి వీరయ్య, తిరుపతి, ట్రేడ్స్ మెన్ ఏరియా సాంబమూర్తి, సెక్రెటరీ కూర రమేష్, గౌరీ ప్రసాద్, ఆది రాజేందర్ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో కామేష్ శక్తి ఏంటో నిరూపిస్తాం - జేబీపీ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్



*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో జేబీపీ వినూత్న రాజకీయ శక్తిగా ఎదగనుందని అందుకు అనుగుణంగా హైకోర్టు న్యాయవాది సీనియర్ నాయకులు యెర్రా కామేష్‌ను విస్తృతంగా వినియోగించుకుంటామని జేబిపి జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం విజయవాడలోని జాతీయ పార్టీ కార్యాలయంలో బీఎస్పీకి రాజీనామా చేసిన పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తన అనుచరులతో కలిసి జైభీమ్ రావు భారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్.. పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నో దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకులు కామేష్ ను అన్ని పార్టీలు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక నూతన రాజకీయ శకానికి నాంది పలకనుందని, అందుకు తొలి అడుగుగా సీనియర్ నాయకులు కామేష్ చేరిక జరిగిందని తెలిపారు. పార్టీని ముందుండి నడిపించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలను కామేష్ కు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. కామేష్ తోపాటు గంధం మల్లికార్జున రావు, నాగుల రవికుమార్, వినయ్, సోను, కొండా రాజేష్, మద్దిరాళ్ళ కిషోర్, బన్ను, నీలం సుబ్బారావు తదితరులు పార్టీలో చేరారు.

## రవాణా రంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆటో, ప్రవేటు వాహనాలను నడుపుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న రవాణారంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తరహాలో రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులు ఉద్యమిస్తున్నా కేంద్రప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమబోర్డుపై తీర్మానం చేసి కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికులు నష్టపోతున్నారని ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభి కార్మికుడికి రూ.12వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఈ చలాన్లు, పన్నుల నుంచి మినహాయించాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు బత్తులు సత్యనారాయణ, మర్రి కృష్ణ, భాస్కర్ జనార్ధన్, ఆరెల్లి కృష్ణ, నరసింహా గణేష్, చింటూ, కోటి రామరాజు, రాజు, రాంబాబు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## బాల మేళా ను ప్రారంభించిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్



*చంద్రుగొండ , ప్రభాతవార్త*

చ్తంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో నిర్వహిస్తున్న బాల మేళా 2025 కార్యక్రమాన్ని బుధవారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి వాజీద్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో బాలమేళా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బాలమేళా కార్యక్రమంలో అక్షరాస్యత, సంఖ్య శాస్త్రం, పునాది ద్వారా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ఈ బాల మేళా ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ బాల మేళా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బాల మేళాలో పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను కాంప్లెక్స్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సి అర్ పి బానోత్ సేవియా, కార్యదర్శి శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, శ్రీకృష్ణ, రవి, శంకర్, ఉపాధ్యాయులు లోకేష్, రామ్ సింగ్, రాధా, శరత్, భద్రు, కౌసల్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కోల్ ఇండియా క్యారమ్స్‌లో సింగరేణి జట్టు విజయం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

కోల్ ఇండియా క్యారమ్స్ టోర్నమెంట్‌లో సింగరేణి క్యారమ్ జట్టు టిమ్ ఛాంపియన్ షిప్ సాధించింది. జార్ఖండ్ లోని రాంచీ వేదికగా లో సిఎంపిడిఐఎల్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా పరిధిలోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతున్న కోల్ ఇండియా క్యారమ్స్ టోర్నమెంట్స్‌లో బుధవారం టిమ్ ఛాంపియన్ షిప్ పోటీలలో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఘన విజయం సాధించినది. డబుల్స్ విభాగంలో సింగరేణి క్రీడాకారుడు బి.శ్రీనివాస్ (భూపాలపల్లి ఏరియా) ఓ.మల్లేశ్ (బెల్లంపల్లి ఏరియా)లు రన్నర్స్‌గా నిలిచారు. సింగిల్స్ విభాగంలో ఆర్.సృజన్ రావు (శ్రీరాంపూర్ ఏరియా) క్రీడాకారుడు ఫైనల్స్‌కు అర్హత సాధించాడు.

## కోల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి జైత్రయాత్ర

**- వరుసగా రెండు మ్యాచ్ లో విజయంతో సెమిఫైనల్‌కు**



*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరుగుతున్న కోల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతున్న ఈ టోర్నీలో గ్రూప్-ఏలో సింగరేణి సహా ఎన్‌సిఎల్, ఎంసిఎల్ ఉన్నాయి. గ్రూప్-బీలో సిసిఎల్, ఎస్ఈసిఎల్, సిఎంపిడిఐఎల్, గ్రూప్-సిలో డబల్యూసిఎల్, ఈసిఎల్, సిఐఎల్, బిసిసిఎల్ జట్లు ఉన్నాయి. ఈ నెల 3వ తేదీన ఎంసిఎల్‌తో జరిగిన మ్యాచ్‌లో సింగరేణి జట్టు 28 పరుగుల తేడాతో గెలుపొందగా... బుధవారం ఉదయం నాగపూర్‌లోని వెటర్నరీ కాలేజీ గ్రౌండ్‌లో ఎన్‌సిఎల్‌తో జరిగిన పోటీలో 3 వికెట్ల తేడాతో (ఎస్‌సిసిఎల్ స్కోర్: 118/20 ఓవర్లు, ఎన్‌సిఎల్ స్కోర్: 117/19 ఓవర్లు) ఒక ఓవర్ మిగిలి ఉండగానే విజయ ఢంకా మోగించింది. దీంతో గ్రూప్-ఏ విజేతగా అగ్రస్థానం సాధించడంతో పాటు సెమీ ఫైనల్‌లోకి ప్రవేశించినది. సింగరేణి జట్టు విజయంలో బ్యాట్ మెన్స్ శశికాంత్, శశ్వంత్, ఆల్ రౌండర్ హరి కిషన్, బౌలర్లు యుగంధర్, మహేశ్ కీలక పాత్ర పోషించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మాలల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



*చంద్రుగొండ ప్రభాతవార్త*

ఎ్తస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ మాలల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. బుధవారం మండల పరిధిలోని వైయస్సా ర్ సెంటర్ లో మాలల సంఘం నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బిజెపి, ఆర్ఎస్ఎస్, అనుబంధ శక్తులు ఒత్తిడి మేరకు రాష్ట్ర శాసనమండలిలో ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడం జరిగిందని. ఒకవేళ తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీ ప్రయోజనం పొందటానికి ఆమోదం తెలిపినప్పటికీ అది సుప్రీంకోర్టులో కొట్టి వేసే అవకాశం మరలా ఉందని. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును శాసనమండలిలో ఆపాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాల్లో ఉన్న వరుస కులాలను దోపిడీదారులుగా అన్ని రాజకీయ పార్టీలు చిత్రీకరిస్తున్నాయని రాబోయే స్థానిక ఎన్నికల్లో మాలలు పాలక పార్టీలకు బుద్ధి చెప్తామన్నారు. అవసరమైతే రాబోయే రోజుల్లో మిలిటెంట్ పోరాటాలు మాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. మాలల సంఘం నాయకులు తలారి నాగరాజు, తంబళ్ల మంగయ్య, బడుగు గణేష్, పోతురాజు రాజారావు, ఎలమందల లక్ష్మణ్, దాసరి వెంకటేశ్, దాసరి క్రాంతి, అల్లి రవీంద్ర, రాయి రాజా, బేతి వంశీకృష్ణ, తలారి అరవింద్, మందపాటి రామకృష్ణ, పానం నరేందర్, అల్లి మనోజ్, నందునూరి మన్నెమ్మ, పోతురాజు మన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వండి

*ుచంద్రుగొండ ప్రభాతవార్త*

్తదివాసి గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారక్క వనదేవతల



జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ ఆదివాసి గిరిజనులు, సమ్మక్క సారక్క జాతర కమిటీ నిర్వాహకులు, బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి చాట్ల ఎల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ... ఎన్నో ఏళ్లుగా వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరను ప్రతి సంవత్స రం బెండాలపాడు గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో గిరిజనుల సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న వారందరూ తల్లులకు బోనాలు సమర్పించి తమ మొక్కులను సమర్పించుకుంటామని అన్నారు. వనదేవతల గద్దెలు అడవిలో ఉన్నందున జాతర నిర్వహించుకునేందుకు అనుమతిని ఇవ్వాలని గ్రామస్తులందరం ఫారెస్ట్ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఫారెస్ట్ అధికారులు కూడా సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..**

**- పాల్వంచ సీహెచ్‌పీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





*పాల్వంచ, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్‌లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటుకు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ, సిబ్బంది పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఐ, సిపి(ఐ)ఎం, సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ పార్టీల అనుబంధ రైతు, కార్మిక సంఘాల నాయకత్వంలో నిరసన కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది. పాల్వంచలోని సీఆర్ భవన్‌లో అడుసుమిల్లి సాయిబాబు, కె సత్య, వేల్పుల రమేష్ అధ్యక్షత వహించారు. రైతు, కార్మిక సంఘాల నాయకులు బండి నాగేశ్వరరావు, కె.బ్రహ్మాచారి, కల్లూరి కిషోర్‌లు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడాపెత్తం దారులకు, పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెట్టేందుకు రైతులు, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చిందని, ఈ చట్టాలు అమలయితే భారత దేశంలో చిన్న, సన్న కారు, పేద రైతుల జీవితాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడతాయని. రైతులను వ్యవసాయానికి దూరం చేసి, ఉపాధి లేకుండా చేసే దుర్మార్గమైన చట్టాలని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలు అమలయితే సంఘటిత, అసంఘటిత కార్మికులు పని దినాలు ,ఉద్యోగ పని భద్రత, జీతాల పెంపు తదితర హక్కులను పూర్తిగా కోల్పోయి, వీధిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిఐటియు, టి యు సి ఐ సంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, తులసి రామ్, వీసంశెట్టి పద్మజ, విశ్వేశ్వర రావు, గోనేల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం చారిత్రాత్మకం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

శాసనసభలో కులగణన, ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందటం చారిత్రాత్మకం అనీ, దేశ చరిత్రలోనే ముఖ్య ఘట్టం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును హర్షిస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్ నాయకులు దండోరా శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నీ రాజకీయ పార్టీలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఈ సందర్బంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నీ వర్గాల ప్రజలకు అండగా వుంటూ, ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ శాస్త్రీయంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి, బలహీన వర్గాలకు మేలు చేసిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు దండోరా శ్రీను, కొత్తపల్లి శ్రీను, గజ్జి శ్రీను, కత్తి శ్రీను, గొడ్ల మోహన్ రావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, బి.జె.పి. నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోనిశెట్టి వెంకన్న, చింతల చెర్వు శ్రీనివాసరావు, సి. పి.ఐ నాయకులు అడుసుమల్లి సాయి బాబు, శ్రీను, టిడిపి నాయకులు కాపా కృష్ణమోహన్ రావు, ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు బంకా అన్వేష్, బోగిని సందీప్, అల్వాల్ సందీప్, ఆటో పెద్దిరాజు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ దారుల బైండోవర్

*జూలూరుపాడు, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



నాటుసారాను విక్రయిస్తున్న పలు వురిని తహసీల్దార్ ఎదుట ఎక్సైజ్ అధికారులు హాజరుపర్చారు. సాయి రాంతండాకు చెందిన తేజావత్ కిషన్, బీమ్లాతండాకు చెందిన బానోత్ కౌసల్య, బదావత్ రామిని, మాచినపేటకు చెందిన గుగులోత్ బుజ్జి, పాపకొల్లుకు చెందిన గుగులోత్ రాజిలి, సూరారం గ్రామానికి చెందిన కొర్ర కృష్ణలను ఆరుగురిని బైండోవర్ చేసి హాజరపారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య ఆదేశాల మేరకు సీఐ జయశ్రీ పర్యవేక్షణలో హెచ్‌సీ ప్రకాశరావును హాజరుపర్చి మరోసారి నాటు సారాయి తయారీ కానీ, అమ్మడం కానీ జరపమని, ఒక్కొక్కరు రూ.2 లక్షల బాండ్ పేపర్లు సమర్పించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజలు



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్రం లోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట జరిపి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా ద్వితీయ వార్షకోత్సవం నిర్వహించారు. బుధవారం దేవాలయంలో పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహా మూర్తి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం, కళశాభిషేకం, అన్నదానం, పడిపూజామహోత్సవము నిర్వహించారు. ఈ సందర్బంగా సుమారు 700 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం జరిగినప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, బోగిని శ్రీను, నాగ భూషణం, లింగాపురం పావని, భట్టు మంజుల, మారుతి నాగేశ్వరరావు, మల్లెల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



ఈ నెల 11వ తేదీన మంగళవారం కొత్తగూడెం పట్టణం కేంద్రంలోని బీసీ భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, విజయవంతం చేయాలని చిత్ర దర్శకులు ఎం సేనాపతి కోరారు. మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ జి సక్రుతోకలిసి ఆయన మాట్లాడుతూ... పోస్టర్ ఆవిష్కరణ తర్వాత మహనీయుల ర్యాలీ, 26 మంది సహనిర్మాతలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది కనుక జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య తెలంగాణ సమాజం కోసం తన ప్రాణాన్ని అర్పించాడని అన్నారు. తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు అలాంటి వారిని సమాజం ఎప్పుడు గుర్తుంచుకోవాలని అందులో భాగంగానే దొడ్డి కొమరయ్య పైన సబ్బండ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సినిమా తీస్తున్నాం అని ఆయన అన్నారు.

## మాలలకు తీరని అన్యాయం జరిగింది



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

జాతీయ మాల మహానాడు పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ధారా చిరంజీవి ఆధ్వర్యంలో వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వర్గీకరించడం వలన మాలలకు తీరని అన్యాయం జరిగిందని, దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్‌రెడ్డి మొండి వైఖరితో ఆ శాస్త్రీయంగా వర్గీకరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... 2024 జనాభా లెక్కల ప్రకారం, ఏదైతే ఉన్న 15 శాతంరిజర్వేషన్లను 25 శాతానికి పెంచి వర్గీకరణ చేయాలని వీరు డిమాండ్ చేశారు. తక్కువగా ఉన్న మాదిగలను ఎక్కువగా చూపించి ఒక అశాస్త్రమైన వర్గీకరణ చేసి తమ యొక్క అహంభావాన్ని చూపిస్తూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కాళ్లు పట్టుకొని మందకృష్ణ మాదిగ వర్గీకరణను శాస్త్రీయంగా రాజకీయ నాయకులు కలిసి కూర్చొని మాలలకు వ్యతిరేకంగా వర్గీకరణ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు ,నామా నవీన్, బర్ల వెంకటరత్నం, నామా పండు, పుట్టి వెంకటేశ్వర్లు, భాష బోయిన అశోక్, గుర్రం లక్ష్మయ్య, ముగిత్యాల భాస్కర్, జీవి రత్నం, కోళ్ల పూడి ప్రవీణ్ తదితరు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల పక్షాన నిలిచిన ప్రజా ప్రభుత్వం

*మధిర ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

సుదీర్ఘకాలంగా మాదిగ సామాజిక వర్గం ఎదురుచూస్తు న్న ఎస్సీ వర్గీకరణ బిల్లు క్యాబినెట్ ఆమోదం తెలిపి మాదిగల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మండల కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక ఆర్థిక స్థితులను అర్థం చేసుకొని సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు. సుదీర్ఘకాలంగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన తక్షణమే సానుకూల వైఖరిని ప్రకటించి చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. బీసీ కుల గణన నిర్వహించి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బీసీలను కూడా అభివృద్ధి వైపు నడిపించాలని ఉక్కు సంకల్పంతో రాహుల్ గాంధీ గారి వాగ్దానం మేరకు భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి క్యాబినెట్ సహచరులందరూ సహకరించి చిరకాల కోరికను నెరవేర్చారన్నారు. అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ... సామాజిక న్యాయం కొలమానంగా భావించే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎంతో



చొరవ తీసుకొని వర్గీకరణ అంశాన్ని అతి సున్నితంగా పరిష్కరించి రిజర్వేషన్ ఫలాలను అందరికీ జనాభా ధామాషా ప్రకారం సమానంగా పంచాలనే కోణంలో ఆలోచించిన వారికి మా సామాజిక పరమైనటువంటి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,మాజీ శివాలయం కమిటీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు, మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జహంగీర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాస్ రావు, పగిడిపల్లి డేవిడ్, గొల్లమందల శ్రీనివాసరావు, కొండ వీరారెడ్డి, మోదుగు బాబు, రూతమ్మ, సంగెపు రేణుక, బాధాకృష్ణారెడ్డి, కోట డేవిడ్, పార్షిప్, సుదీర్ అల్విన్, కొంగల సతీష్, కనకపూడి గోపాల్, మాగంటి జంపయ్య, కాటారపు బోస్, సంగీత నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోట రామారావు, అద్దంకి పూర్ణయ్య, కృష్ణ, అచ్చరావు తోట, దర్శి కిరణ్, బాలు, మంద వంశీ, తాళ్లూరి రూబెన్,తాళ్లూరి భాస్కర్, ఒగుల లక్ష్మారెడ్డి, మైలవరపు చక్రి,దోర్నాల సునీల్, దర్శి కిరణ్, బంక మధు, పగిడిపల్లి ప్రభాకర్, దూదేకుల జానీ వివిధ గ్రామాల్లోని మాదిగ సామాజిక వర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# ఇసుక ట్రాక్టర్ అపహరణ కేసులో పోలీసుల నిర్లక్ష్యం

## తహశీల్దార్ ఇచ్చిన పిర్యాదుకే దిక్కులేదు..!

*ములకలపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :*

తెలంగాణాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తుంది. ములకలపల్లిలో మాత్రం ఫ్రెండ్లీ ఇసుక మాఫియా పాలసీ నడుస్తుంస్తుంది. ఇసుక మాఫియాపై ఈగ వాలకుండా వారిపై ఎలాంటి పిర్యాదు వచ్చినా వారిని వెనకేసుకు రావడం పోలీసుల బాధ్యతగా ఉన్నట్లు కనిపిస్తుంది. సామాన్యుడు పోలీసు స్టేషన్ మెట్లెక్కినా ఎలాంటి ఫలితం ఉండదు. సాక్షాత్తు మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ కార్యాలయం తన ఆవరణలో ఉంచిన ట్రాక్టర్ దొంగతనానికి గురైందని తహశీల్దారే పిర్యాదు చేసినా పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇందుకు ఉదాహరణగా కనిపిస్తుంది. దొంగతనం జరిగి 16 రోజులుజనవరి 17న అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను స్థానిక రెవిన్యూ అధికారులు పట్టుకొని వారి కార్యాలయంలో ఉంచారు. ఈ ట్రాక్టర్ జనవరి 18 అర్ధరాత్రి దొంగతనానికి గురైంది. ఈ విషయమై తేదీ 20/01/2025 స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆర్ సీ నెం బీ/19/2025 పేరున తమ కార్యాలయంలో ఇసక ట్రాక్టర్ నంబర్ టీఎస్ 28 జీ 5359 దొంగతం జరిగిన విషయమై ములకలపల్లి పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు స్వయంగా తహశీల్దార్ పిర్యాదు చేశారు. ఈ విషయంలో ట్రాక్టర్ దొంగతనానికి గురై 16 రోజులు గడుస్తున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తహశీల్దార్ కార్యాలయం అధికారులు అయోమయంలో పడ్డారు. ఇసుక మాయంపై ఇచ్చిన ఏ పిర్యాదుపై పోలీసులు స్పందించలేదు ఇటీవలే మండలంలో రెవిన్యూ అధికారులు అక్రమంగా తరలిస్తున్న వందల క్యూబిక్ మీటర్ల ఇసుకను సీజ్ చేశారు. ఈ ఇసుకను మాఫియా రాత్రికి రాత్రే మాయం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. సీతారాంపురం, గుర్రాలకుంట ప్రాంతాల్లో సీజ్ చేసిన ఇసుక మాయంపై స్థానిక రెవిన్యూ అధికారులు కొందరు వ్యక్తులపై చేసిన పిర్యాదు పై సైతం పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంపై మండలంలో చర్చ జరిగుతుంది. ఇసుక మాఫియా పై ఎవ్వరు పిర్యదు చేసినా పోలీసులు స్పందించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇసుక మాఫియాపై పోలీసుల ఉదాసీనత కారణంగా ఇసుకాసురులకు మరింత ధైర్యం వచ్చింది. కార్యాలయాల్లో ఉంచిన ట్రాక్టర్లను దొంగతనం చేసేవరకు ఇసుక మాఫియా ఎదగడం వెనక పోలీసుల సహాయ సహకారాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పోలీసుల ఉదాసీనత కారణంగా మండలంలో ఇసుక, మట్టి దందా మూడు పూవులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. సాక్షయాత్తు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్టేట్ పిర్యాదుకే పోలీసులు స్పందించలేదంటే ఇక సామాన్యుల పిర్యాదుకు పోలీసులు స్పందిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# మేడారం జాతరలో ఐఎన్టీయూసీ నాయకులు

*రుద్రంపూర్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

సింగరేణిలో ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టఈయూసీ నాయకులు, కుటుంబ సభ్యులతో మేడారం సమ్మక్క సారక్క జాతరలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ బుధవారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులతో కలసి మేడారం సమ్మక్క సారక్క జాతర మొక్కులు చెల్లించారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సింగరేణి లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు,





పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సింగరేణిలో కార్మిక వర్గానికి సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నందుకు గాను అలాగే సింగరేణి సంస్థ దినదిన అభివృద్ధి చెంది కార్మికులు ఆయురారోగ్యాలతో వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మకి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్ , నరసింహారెడ్డి ధర్మపురి ,సమ్మయ్య, వికాస్ యాదవ్ , ఆల్బర్ట్ , ఎండి రజాక్, పితాంబర్రావు, ఎస్ కే గౌస్ ,పోశం శ్రీనివాస్ ,కాలవల శ్రీనివాస్, రాజేష్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్ తో పాటు అన్ని అరియాల వైస్ ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మతిస్థిమితం లేని వృద్ధురాలు అప్పగింత




*మధిర ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మతిస్థిమితం కోల్పోయి మధిరకు చేరుకుని ఆర్కే ఫౌండేషన్ లో ఆశ్రయం పొందిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు బుధవారం అప్పగించారు. ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణ తెలిపిన మేరకు మెగావత్ రూప్లే భాయ్ 60 మావుటూరు తండా ,అర్ధవీడు (మండలం) ప్రకాశం (జిల్లా) ఈమె కొద్ది రోజుల క్రితం భర్త రూప్ల నాయక్తో కలిసి తిరుపతిలో ఉన్న కూతురిని కలిసేందుకు వెళుతూ బస్టాండ్ లో తప్పిపోయింది. కాగా ఈమె మధిర పట్టణంలో ఒక పెట్రోల్ బంక్ వద్ద సంచరిస్తూ ఉండడంతో పెట్రోల్ బంకు సిబ్బంది మధిర టౌన్ పోలీసులకు సమాచారం అందించగా, మతి స్థిమితం లేకపోవడంతో ఆమెను ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. వృద్ధురాలు ఆచూకీ కోసం ప్రయత్నించిన క్రమంలో సోషల్ మీడియా ద్వారా చూసిన కుమారుడు కుమార్తెలు తమ తల్లి బ్రతికే ఉందని తెలుసుకొని తల్లిని తీసుకొని వెళ్లేందుకు బుధవారం మధిరకు వచ్చారు. కానిస్టేబుల్ తమ్మిశెట్టి శ్రీనివాసరాజు సమక్షంలో వృద్ధురాలు రూప్లే భాయ్ ని మనవడు వంశీ నాయక్ కు అప్పగించారు. వృద్ధురాలిని తీరదీసి ఆశ్రమం కల్పించినందుకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

## సత్తుపల్లి ఎం పీ ఓ బదిలీ

*సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండల పరిషత్ అధికారిగా( ఎం పి ఓ ) విధులు నిర్వహిస్తున్న టి కృష్ణను ఎం సూర్ బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎంపీ ఓ కృష్ణ బుధవారం రిలీవ్ అయ్యారు. ఈయన స్థానంలో వైరా మండల పరిషత్ అధికారినిగా పనిచేస్తున్న జోత్స్నను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈమె గతంలో ఇక్కడ పంచాయతీ సెక్రటరీగా మరియు చివరగా మండల పరిషత్ అధికారిగా పనిచేశారు. ఎంపీవోగా కృష్ణ సత్తుపల్లి మండలంలో దాదాపు ఐదు సంవత్సరాలు పాటు విధులు నిర్వహించి గ్రామపంచాయతీలో ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఆయా పంచాయతీలను అభివృద్ధి పదం వైపు శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయనకు అన్నీ వర్గాల నుంచి పేరు ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం జిల్లాలో కొందరు ఎంపీ ఓలు ఎక్కువ కాలం పని చేసినటువంటి వారిని డిప్యూటేషన్ పై ఈ బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.

## ఎస్టీ వర్గీకరణ చేపట్టాలి

*బయ్యారం,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:*

ఎస్టీ వర్గీకరణ చేపట్టా లని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకటర త్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీరుగా రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వట్టం ఉపేందర్, కన్నయ్య, శివకుమార్, చీమల గోపాల్, వెంకన్న, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం మండల కమిటీలో మార్పులు చేశారు. మండల అధ్యక్షులుగా అల్లెం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తోలెం మురళి, ఉపాధ్యక్షులుగా మల్సూర్, విక్రమ్ లను ఎన్నుకున్నారు.

# చదువెట్టా చెప్పేది ...?

**-సమీపిస్తున్న పది పరీక్షలు**
**-ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉన్నతాధికారుల ఒత్తిళ్ళు**
**-మారం చేసే విద్యార్థులను మందలిద్దాంటే ఫిర్యాదులు**
**-ఉపాధ్యాయుల మానసిక ఒత్తిళ్ళపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

పది పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఈ విద్యాసంవత్సరం ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉన్నతాధికారులు జారీ చేస్తున్న ఆదేశాలతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికు గురవుతున్నారు. చదవకుండా మారం చేసే విద్యార్థులను మందలించి క్రమశిక్షణలో పెడదామంటే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇటువంటి గందరగోళ పరిస్థితిలో ఉపాధ్యాయులకు ముందు నుయ్యి .. వెనుక గొయ్యి అన్న చందంగా నలిగిపోతున్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులకు వారికి విద్య నేర్పే గురువులంటే భయం, భక్తి లేకుండా పోయింది. దీంతో క్లాసులో ఉపాధ్యాయులు బోదించే పాఠాలు ఇంటికి వచ్చే సరికి మర్చిపోతున్నారు. ఈ సమయంలో కంఠస్థ పట్టడం, పాస్ మార్కుల గురించి ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది. ఒకప్పటి విద్యార్థులకు గురువులంటే భక్తి, భయం ఉండేవి. చిన్నతనంలో ఉపాధ్యాయులు వేసే దండనలకు అనేక అర్థాలు ఉన్నాయి. మోకాళ్ళ మీద కూర్చోపెడితే వినయంగా ఉండాలని, నోటి మీద వేలు వేసుకోమంటే నీ గురించి నీవు గొప్పలు చెప్పుకోవద్దని, చెవులు పట్టుకోమంటే శ్రద్ధగా వినమని, బెంచి ఎక్కి నిలబడమంటే నీ లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, గోడవైపు చూస్తూ నిలబడమంటే ఆత్మపరిశీలన చేసుకోమని, తరగతి బయట నిలబెడితే పరిసరాలను పరిశీలించి నేర్చుకోమని, బ్లాక్ బోర్డు తుడవమంటే తప్పులు సరిచేసుకోమని, ఏదైనా విషయం ఎక్కువ సార్లు రాయమంటే గెలిచే వరకు పోరాడమని అంతరార్థం ఉంది.

కానీ ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయులు విద్యార్థులను కొట్టొద్దు ... తిట్టొద్దు ... బడికి రాని విద్యార్థిని కారణం ఏంటని అడగవద్దు ... చదవాలని, హోమ్‌వర్క్ అని విద్యార్థులను నిలదీసినా టీచర్లదే తప్పు. విద్యార్థుల తలరాతను మారుద్దామని పొరపాటున ఒక దెబ్బ వేస్తే ... ఇంకేముంది బడి ముందు ధర్నాలు, ఉపాధ్యాయులపై దాడులు, పోలీసు కేసులు, ఉద్యోగం నుంచి తొలగించమని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు వంటివి చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు.


6వ తరగతి విద్యార్థి దశ నుంచే కట్టింగ్ స్టైల్‌ను మార్చడం, రంధ్రాలు ఉన్న జీన్స్ బట్టలు ధరించడం ప్రస్తుత విద్యార్థులకు ఫ్యాషన్‌గా మారింది. ఉపాధ్యాయుల ముందే వెకిలి వేషాలు వేయడం తోటి విద్యార్థి ఉపాధ్యాయుడు అటుగా రావడం చూసి చెబితే ఆ .. ఆ వస్తే రాని అనే సమాధానం నేర్చారు. విద్యార్థుల తల్లిదండ్రులే తమ పిల్లలను వెనకేసుకు రావడంతో విద్యార్థులలో గురువులను ఎదిరించే నైజం జడలు విప్పుతుంది. కొంతమంది తల్లిదండ్రులైతే మా పిల్లవాడికి చదువు చెప్పకపోయినా పరువాలేదు ... కొడితే మాత్రం ఊరుకోం అని ఉపాధ్యాయులను బెదిరిస్తున్నారు. ఇటీవల భద్రాచలంలోని ఒక పాఠశాలలోని ఉపాధ్యాయులపై నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్ళి విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన సంఘటన సైతం చోటుచేసుకుంది.

ఇటువంటి పరిస్థితులలో పిల్లలకు చదువు చెప్పడం ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. విద్యార్థులను భయపెట్టకపోతే చదువు ఎలా వస్తుందనేది కొందరు మేధావుల ప్రశ్న. పోనీలే మనకెందుకులే అని ఊరుకుందామా అంటే 10వ తరగతిలో విద్యార్థుల బండారం బయటపడుతుంది. ఉత్తీర్ణత శాతం తక్కువ ఉంటే మళ్ళీ ఉపాధ్యాయులకే నోటీసులు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల నడవడికపై ఎన్నో సార్లు ఉపాధ్యాయులు హెచ్చరించినా, విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై వివరించినా వారి ప్రవర్తనలో మాత్రం ఎటువంటి మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులుగా చూస్తూ కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఒత్తిడికి గురవుతున్నారు. పిల్లలకు బడిలో భయం లేదు... ఇంట్లో కూడా భయం లేకపోవడం వలననే సమాజంలో చెడు వ్యసనాలకు ఆకర్షితులై నేరప్రవృత్తిని అలవర్చుకుంటున్నారు. ఈ తరుణంలో ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది రాళ్ళు వేసేది ఉపాధ్యాయులే అన్న విషయాన్ని సదరు తల్లిదండ్రులు గుర్తించుకోవాలని పలువురు మేధావులు అభివర్ణిస్తున్నారు.

# శోభాయమానంగా ముత్యాలమ్మ వారి శోభాయాత్ర

**-దుమ్ముగూడెం పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళిన అమ్మవారి గరగలు**
**-ఇంటి వద్దకు వచ్చిన గరగలకు భక్తుల ప్రత్యేక పూజలు**
**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర మూడవర రోజు పోటెత్తిన భక్తజనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సందర్భంగా బుధవారం జాతర మూడవ రోజు భక్తులు పోటెత్తారు. ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అమ్మవారి జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా ... బుధవారం మూడవ రోజు అమ్మవారి ప్రతిరూపాలైన గరగల ప్రథమ శోభాయాత్ర (ఊరేగింపు) కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సాయంత్రం 5 గంటల నుంచి అమ్మవారి ప్రతి రూపాలైన గరగల ఊరేగింపు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, వివిధ వేషధారణల నడుమ శోభాయమానంగా జరిగింది. మగవాళ్ళు ఆడవారి వేషధారణలతో అమ్మవారి గరగలను తలపై పెట్టుకుని గ్రామ పురవీధుల్లో ఇంటింటికి తిరుగుతూ భక్తులు ఇచ్చిన ప్రసాదాలను స్వీకరించి వారి కష్టసుఖాలను తెలుసుకుని అమ్మవారి అనుగ్రహం పొందేలా దీవించారు. జాతర జరుగు 9 రోజుల్లో మూడవ, ఆరవ, తొమ్మిదవ రోజుల్లో మూడు ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఊరేగింపు కార్య కమంలో ఆశేష భక్తజన సందోహాల నడుమ శోభాయ మానంగా జరిగింది.



**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమం**

అమ్మవారి జాతర జరుగు 9 రోజులు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమం ఆలయ ముందున్న శ్రీముత్యాలమ్మ కళావేదికపై నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. బుధవారం భీమవరం కళాకారులచే మోహన్, సినీ ఆర్కెస్ట్రా మ్యూజికల్ నైట్ కార్యక్రమం శ్రోతలను, కళాభిమా నులను అలరించింది. ఉభయ రాష్ట్రాల్లో పేరుగాంచిన మోహన్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని సోనీ వైన్స్ అధినేత ఎం.డీ.హాలీంఖాన్ ఆర్థిక సహాయంతో నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది కళాకారులు, కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని తిలకించి ఆనందించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# 10 తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత అవ్వాలి

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున ప్రత్యేక శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని రేగుపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని పదవ తరగతి తర్వాత



ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడానికి 40 రోజుల సమయం ఉన్నందున ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడ్డ పిల్లలను టీచర్లు తప్పనిసరిగా బాధ్యత వహించాలని, పదవ తరగతి పరీక్షలు అంటే పిల్లలు భయపడకుండా వారికి అవగాహన కల్పించాలని, హెచ్‌ఎం వార్డెన్ మరియు సబ్జెక్ట్ టీచర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండి పిల్లల పర్యవేక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని, పిల్లలను ఎవరిని ఇంటికి పంపకూడదని, హెచ్‌ఎం మరియు సబ్జెక్ట్ టీచర్లు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. విద్యార్థినిలు స్లిప్ టెస్టులు రాసిన తర్వాత మార్కుల జాబితాను చూసి మీరు రాసింది కరెక్టో కాదో సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినిలకు రగ్గులు పదవ తరగతి స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ టి డి ఓ అశోక్ కుమార్, ఎస్ ఓ ఉదయభాస్కర్, తాసిల్దార్ అశోక్ కుమార్, హెచ్‌ఎం సావిత్రి, వార్డెన్ శారద మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దుమ్ముగూడెంలో రేగా కాంతారావు పర్యటన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండల పరిధిలో గల తూరుబాక, తీ.కొత్తగూడెం, సింగవరం, కొత్త దంతేనం, రామారావు పేట, డబ్ల్యూఎల్.రేగుబల్లి, పర్ణశాల, చిన బండిరేవు గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పర్యటించనున్నట్లు ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ సభ్యులు తెలియజేశారు. కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్‌లను అమలు జరపాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు**




**ఖమ్మం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించ వద్దు**

**సైబర్ క్రైమ్ ఏసిపి సి హెచ్ ఆర్ వి ఫణిందర్,,**




**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించ వద్దని జిల్లా సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్ ఆర్ వి ఫణిందర్ సూచించారు ,బుధవారం సైబర్ జాగ్రత్త దివాస్ లో భాగంగా విజయ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిప్టో ,బిట్, కాయిన్, పిరమిడ్ ఎం ఎల్ ఎం, జంపుడు ,డిపాజిట్, మోసాల విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని వివరించారు, ఎలాంటి న్యాయమైన పెట్టుబడి, కచ్చితంగా ఆర్థిక లాభాలు, హామీ ఇవ్వరాదని సూచనలు చేశారు, నకిలీ ఎక్స్చేంజిలు, వాలెట్లు, మోసపూరిత ,ప్లాట్ఫా రంలో, డిపాజిట్ తీసుకున్న తర్వాత, మాయమవుతాయని అవగాహన కల్పించారు, పిరమిడ్ స్కీములు, కొత్త పెట్టుబడుదారులను , ఆకర్షించడానికి ,మోసగాళ్లు కమీషన్లు ఆఫర్ చేస్తారని, పేర్కొన్నారు, ఏదైనా సంస్థ మీ ప్రైవేట్ కి ,లేదా వాళ్ల వివరాలు అడిగినప్పుడు అది మోసం ముందు జాగ్రత్తలు, తీసుకోవాలన్నారు, నిజమైన సంస్థలను నిర్ధారించి నమ్మదగిన పేరు ఉన్న ఎక్స్చేంజిల్లా మాత్రమే ట్రేడ్ చేయాలని ఈ మేరకు గుర్తు చేశారు , టూ ఫ్యాక్టర్ అతంటికేషన్, హార్డ్ వాలెట్లో ఉపయోగిస్తూ, అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు, డిజిటల్ అరెస్టులు ,పెట్టుబడి ,కొరియర్, ఉద్యోగ మోసాల,19 30 ఎన్సిఆర్పి ,పోర్టల్ గోల్డెన్ అవర్, యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ప్రస్తావించారు, ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడిన యెడల, 19 30 కాల్ చేయాలని ,డబ్ల్యు ,డబ్ల్యు, డబ్ల్యూ, సైబర్ క్రైమ్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చని కోరారు, ఈ కార్యక్రమంలో విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ,వైస్ ప్రిన్సిపాల్, సైబర్ క్రైమ్ ఎస్ఐ ,ఎం విజయకుమార్ ,ఎం ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



# రేవంత్‌రెడ్డి చిత్తపటానికి పాలాభిషేకం

**రఘునాధపాలెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
స్వతంత్ర భరతద్నేశ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రేవంత్‌రెడ్డి సర్కారు 42 రిజర్వేషన్ను అమలు చేస్తు అసెంబ్లీలో తీర్మనం చేయడం జరిగింది. కృతజ్ఞతగా రఘునాదపాలెం మండలంలోని చిమ్మాపూడి గ్రామం లో కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనెబోయిన పాప య్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్మిసెట్టి నరేష్ సెక్. రహీంపశ పావురాల రాముడు పావురాల వెంకన్న. పొన్నం యాదగిరి సీపీఐ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి

**ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, బుధవారం నగరంలో మైనర్ డ్రైవింగ్ ప్రత్యేక దృష్టి సారించామని, నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు తెలిపారు, రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ,ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ట్రాఫిక్ పోలీసులను అప్రమత్తం చేశామని వివరించారు, ర్యాష్ డ్రైవింగు ల్లో మైనర్లు ఎక్కువగా పట్టబడుతున్నారని, రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని పేర్కొన్నారు, మధ్యమధ్యలో వాహనాల నడపడం వల్ల ఒకటైతే, మరొకటి రాష్ డ్రైవింగ్ ద్వారా, బైక్లు కార్లు నడుపుతూ, వరుస ప్రమాదాల వారిని పడుతున్నారని తెలిపారు, గతంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీస్ వారికి పట్టుబడితే ,జరిమానా వేసి తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు, రాబోవు రోజుల్లో డ్రైవింగ్ చేస్తున్న



మైనర్ల వాహనాలు సీజ్ చేసి ,వారితో పాటు వారి తల్లిదండ్రులను, న్యాయస్థానంలో హాజరపరచడం జరుగుతుందని హెచ్చరించారు. అలాంటి వారి ఆట కట్టించడానికి ,ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్న వారిపై, కఠిన చర్యలు తీసుకుం టున్నామన్నారు, ద్విచక్ర వాహనాలకు లైసెన్స్ నెంబర్ ప్లేట్, నెంబర్ సక్రమంగా లేని ,నంబర్ క్యాంపరింగ్ కలిగిన వాటి విషయాల్లో కూడా నిగా పెట్టేమన్నారు, ఒకవేళ పట్టుబడిన వాహనాల్లో నంబర్ తుడిచి వాహనాల గుర్తించడానికి,తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేస్తున్నట్లు ఏసీపి శ్రీనివాసులు స్పష్టం చేశారు,



# రూ.4 కోట్లతో 57వ డివిజన్‌లో అభివృద్ధి పనులు

**మంత్రి తుమ్మల చొరవతో మోడల్‌గా 57వ డివిజన్ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిన కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం**

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని 57 డివిజన్ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుంది. పేదలు , బడుగు బలహీన వర్గాలు ఉండే కాలనీలో కార్పొరేటర్ మహమ్మద్ ముస్తఫా రఫీదా బేగం చొరవ అభినందనీయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తో ప్రస్తుతం నాలుగు కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డివిజన్ కు భారీగా నిధులు ప్రకటించారు. వడ్డెర కాలనీ, వికలాంగుల కాలనీలో డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. గతంలో చిన్న చిన్న మురికి కాలువలు మాత్రమే ఉండే ఈ ప్రాంతాలలో నేడు సిసి రోడ్లు, డ్రెయిన్, ఇతర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గతంలో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లమీద ప్రవహించి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అంతే గాక రోగాల బారిన పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం డ్రైన్లో ఎటువంటి నీరు నిలవకుండా బాక్స్ డ్రైన్ లను నిర్మించారు.బస్తి దవాఖాన కోసం: మల్లు శివరాం ఆశ్రమం సమీపంలోని సెయింట్ మేరీస్ స్కూల్ పక్కన సుమారు మూడు ఎకరాల స్థలంలో బస్తి దవాఖాన, ప్రభుత్వ హైస్కూల్, సుందరమైన పార్కు కోసం ప్రతిపాదన సిద్ధం చేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపాదన అమలు చేయాలని ఈ మేరకు మంత్రి జిల్లా కలెక్టర్కు లేఖ అందజేశారు. మిషన్ భగీరథ తో ఇంటింటికి నీరు అందజేసే కార్యక్రమం పూర్తి చేశారు. అంతేగాక కార్పొరేటర్ చొరవ తీసుకొని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి తో మాట్లాడి చెరి రూ .50 లక్షలు చొప్పున నిధులను అడిగారు. కాలనీలో వీధిలైట్లు , సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు నిధులు కావాలని ఇద్దరు ఎంపీలను కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. మోడల్ కాలనీ కావాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.

# క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణకు 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

**ఖమ్మం, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త**
ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# కేంద్రప్రభుత్వ విధానాలను నిరశిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :*

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ వామపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాల జాతీయకమిటీ పిలుపుమేరకు బుధవారం కార్మిక సంఘాలు, రైతు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన ధర్నా నిర్వహించారు. రైతు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, బొల్లం రాజు, ఆర్.మధుసూదన్‌రెడ్డి, మిడిదొడ్ల నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ మూడు చట్టాలను తీసుకొచ్చిందని, గతంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి 4బార్కోడ్లుగా తయారుచేసి కార్మిక వ్యతిరేక




విధానాలు అవలంభిస్తుందన్నారు. దీని వలన రైతులు, కార్మికుల జీవితాలు అధోగతిపాలవుతున్నాయన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ కారం రామారావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయల భిక్షం, గద్దం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తోట రమేష్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, బోసెట్టి సంపత్, మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సంతోష్‌బాబు, సంజీవరెడ్డి, నరసింహారావు, బన్నీ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు నల్ల రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీపై అవగాహన సదస్సులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :*




కుష్టు వ్యాధి ఏ బ్యాక్టీరియా వలన వస్తుంది, దాని లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మణుగూరు పట్టణంలోని పైలెట్‌కాలనీలో అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కుష్టువ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుందని, చర్మంపై ఎటువంటి రాగి రంగు మచ్చలున్నా, స్పర్శ లేకున్నా ఆరోగ్య కేంద్రానికి రావాలని లెప్రోసీ నోడల్ పర్సన్ డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది కృష్ణకుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డీవార్మింగ్ డేను విజయవంతం చేయాలి

**- మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :*



ఈ నెల 10న జాతీయ డీవార్మింగ్‌డేను విజయవంతం చేయాలని మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాతీయ డీవార్మింగ్‌డే యొక్క ప్రాముఖ్యత, అమలువిధానం, ప్రణాళికపై చర్చించారు. మండలంలోని అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిసహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ నిషాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :*



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో కలిసినట్లు బుధవారం తెలిపారు. రాష్ట్రంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపినట్లు, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరినట్లు ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీలో పర్యటించిన కమిషనర్ ప్రసాద్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :*



మణుగూరు మున్సిపాలిటీలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ప్రసాద్ బుధవారం పర్యటించారు. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై కార్మికులు శుభ్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించి ఎక్కడా చెత్తాచెదారం లేకుండా తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు సందర్శించిన ఐటిడిఏ పివో

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 05.*



అశ్వాపురం మండలంలోని కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు సందర్శించారు. పర్యాటకులు వస్తున్నది లేనిది స్వయం సహాయక సంఘాల మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి వో మాట్లాడుతూ భద్రాచలం రామాలయం దేవస్థానానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా పర్యాటక స్థలాలను సందర్శించడానికి ఉత్సాహపడతారని అందుకోసం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం త్వరలో ప్రారంభిస్తామని, అలాగే బొజ్జుగుప్ప, కిన్నెరసానిలో బోట్ షికారు, కనిగిరి అందాలు దానిలో భాగంగా కాకతీయుల కాలం నాటి తుమ్మల చెరువులో బోటింగ్ షికారు చేయడానికి చాలా అణువుగా ఉందని అన్నారు. తుమ్మల చెరువు బోటి షికారింగు కు వచ్చే పర్యాటకుల పట్ల నిర్వాహకులు చాలా జాగ్రత్తలు పాటించాలని, తప్పనిసరిగా గజ ఈతగాళ్లు బోటింగ్ షికారు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారు బోట్ షికారు చేసి వెళ్లేలా చూడాలని అన్నారు. అనంతరం సరదాగా చెరువులో బోట్ షికారు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయ్ భాస్కర్, జేడీఎం హరికృష్ణ, సెక్రెటరీ దినేష్ కుమార్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు సుప్రియ, తులసి, సరోజా, అమల, శృతి, పూర్ణ, నాగమణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 05.*

మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో టీపీసీసీ పిలుపు మేరకు ఓబీసి మండల అధ్యక్షులు బచ్చువెంకటరమణ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో నిర్వహించిన ఆర్థిక, రాజకీయ, కులగణన సర్వేలో బీసీల కులాలకు న్యాయం జరిగిందని, 46.25 శాతం బీసీ కులాల వారు ఉన్నారని స్వయంగా మంగళవారం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఏ ఒక్క రాష్ట్రములో కులగణన చేపించలేదని, మా నాయకుడు రాహుల్ గాంధీ బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి చూపారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మల్లెలమడుగు గ్రామ అధ్యక్షుడు బారాస్ సంపత్, ప్రధాన కార్యదర్శి తూము పెద్ద రాఘవులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ నరసింహారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రవి,బేతం బాబు, చామకూరి వెంకన్న, పదం నరసింహారావు, నారాయణ, నాగేష్ నాగేశ్వరావు, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలి

**ఎస్ ఐ రాజ్ కుమార్**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 5.*




రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. కాస్మాత్తుగా జరిగే రోడ్డు ప్రమాదాలలో నిత్యం రోడ్డు ప్రమాదాలలో ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఎస్సై రాజ్ కుమార్ వాహనదారులకు అవగాహన కల్పించారు.మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం వాహన తనిఖీలు చేపట్టి సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ ని బంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. అతివేగంగా,మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని డ్రైవర్ లకు సూచనలు చేశారు. స్థానిక పోలీస్ సిబ్బంది,టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## చూడముచ్చటగా రామయ్య నిత్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతరామ చంద్ర స్వామి వారి దేవస్థానం లోబుధవారం స్వామి వారి నిత్య కళ్యాణం చూడముచ్చట గా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఅధిక సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు.



# ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు: రేగా

ఇల్లందు, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):
రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో క్రియాశీలకంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆరోపించారు. పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న అయిత ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టేకులపల్లి మండలం బేతంపూడి పిఎసిఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ ను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల పక్షాన నిలబడి ఆ కంపెనీతో మాట్లాడడమే లక్కినేని సురేందర్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. సురేందర్ తో పాటు ఏమాత్రం సంబంధంలేని మరో బిఆర్ఎస్ నాయకుడు రాజును కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని ప్రజల పక్షాన అడుగుతున్న బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై కేసులు పెట్టి ప్రజల దృష్టిని మరల్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న అనేక దేవుళ్లపై ప్రమాణాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క పథకాన్ని కూడా సరిగా అమలు చేసే పరిస్థితి లేదన్నారు. దీని పర్యవసానంగా మొన్న జరిగిన గ్రామసభల్లో



ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే బిఆర్ఎస్ నాయకులను ఇళ్లకే పరిమితం చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అధికార పార్టీ నేతల మాటలు విని బిఆర్ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పద్ధతుల్లో వ్యవహరిస్తున్న అధికారులను రానున్న కాలంలో రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు ఎదుర్కొని, జైళ్లలో మగ్గి వచ్చిన చరిత్ర కేసీఆర్ వారసులకు ఉందన్నారు. ఇప్పుడు పెడుతున్న కేసులకు భయపడే సమస్య లేదని తేల్చి చెప్పారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. ఒక్క ఏడాదిలోనే 1,30,000 వేల కోట్లు అప్పు చేశారని, వాటితో ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని రానున్న ఎన్నికల్లో ప్రజా తిరుగుబాటు ముందు నిలువలేరన్నారు. మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఇల్లందు సబ్ జైల్లో ఉన్న లక్కినేని సురేందర్, రాజులను పరామర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు సిలువేరు సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, జాఫర్, శీలం రమేష్, బొమ్మెర్ల వరప్రసాద్, బావ్ సింగ్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, రేణుక తదితరులు ఉన్నారు.




## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం



ఇల్లందు, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు కే. సారయ్య, కొక్కు సారంగపాణి, నాయిని రాజు, ఎస్ ఏ నబి, రామ్ సింగ్ విమర్శించారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లు, రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొస్తున్నది అన్నారు. సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ సదస్సులో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, బంధం నాగయ్య, ఆలేటి కిరణ్, మల్లెల వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, రాసుద్దీన్, తాళ్లూరి కృష్ణ, అజయ్, బాస శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థినులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

## - వార్డెన్లను ఆదేశించిన జడ్జి భానుమతి

కొత్తగూడెం లీగల్, (ప్రభాతవార్త):
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం కొత్తగూడెంలోని నాలుగు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల బాలికల వసతిగృహము ఏ పవర్ హౌస్ బస్తీ, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఏ పవర్ హౌస్ బస్తి, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బీసీ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన





సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ నాలుగు హాస్టల్స్ లలో ఆహారపు మెనును, సమయపాలన పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే కోరం..

ఇల్లందు, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను బుధవారం హైదరాబాదులో ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతకు ముందు అండర్ 19 మహిళల ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాచలంకు చెందిన గొంగిడి త్రిష కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం కోటి రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు తదితరులు ఉన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్లో గుర్తింపు

సత్తుపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సత్తుపల్లి పట్టణ, మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో హాజరై డాక్టర్ మట్టా మాట్లాడుతూ పై విధంగా అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ పాలన ప్రజలు మెచ్చుకునే విధంగా కొనసాగుతుందని గ్రామాల్లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి గ్రామపంచాయతీలలో మండల పరిషత్ లో మూడు రంగుల జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు డాక్టర్ మట్టా పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు హామీ ఇవ్వని పథకాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలకు త్వరలో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయ నున్న దృష్ట్యా గ్రామాల్లో గ్రూపులు లేకుండా అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా ప్రతి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని డాక్టర్ మట్టా దయానంద కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా అందరూ పార్టీ కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని ఇంటింటికి ప్రచారం చేయాలని ఈ



సందర్భంగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు ఉడతనేని అప్పారావు తోట సుజలా రాణి దూదిపాల రాంబాబు గ్రాండ్ మోలాలి దొడ్డ శ్రీనివాస రావు నరుకుల్ల అప్పారావు మందపాటి పద్మావతి జ్యోతి రవీందర్ రెడ్డి పింగళి శామ్యూల్ దొడ్డకులు గోపాలరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు హాజరైన వారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)



ద్విచక్ర వాహనంపై అశ్వరావుపేట వైపు నుండి సత్తుపల్లి స్వగ్రామం వస్తుండగా మండల పరిధిలోని తాళ్లమడ గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన బుధవారం జరిగింది. సత్తుపల్లి ఎస్సై ఏ రఘు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావు నగర్ కు చెందిన ఎస్కే షాజహాన్ ఎస్కే హ షిఫ్, లో అశ్వరావుపేట వైపు నుండి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వైపు వస్తుండగా తాళమడ సమీపంలోకి రాగానే వెనుక వైపు నుండి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఎస్.కె షాజహాన్ అక్కడకక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి ఎస్.కె ఆసిఫ్ కు తీవ్ర గాయాల కాగా స్థానిక ప్రభుత్వ హాస్పటల్లో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ రఘు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు సంతానం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘు తెలిపారు.

# ఎంఇఓ కార్యాలయం వద్ద మధ్యాహ్నభోజన కార్మికులకు ధర్నా



**అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్నభోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు, వంట బిల్లులు, కోడిగుడ్డు బిల్లులు విడుదల చేయాలని కోరారు. అదే విధంగా మధ్యాహ్నభోజన కార్మికులకు వేసవి సెలువుల్లో కూడా వేతనాలు మంజూరి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.10వేల వేతనం ఇవ్వాలని, 5నెలల పిండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో మహబూబ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగదుర్గ, సీత, యామిని, మహాలక్ష్మి, పద్మ, విజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
నేడు అనగా గురువారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో 3ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎడిఇ బుధవారం ఒప్రకటనలో తెలిపారు. 132/33కెవి మరమ్మత్తుల నేపథ్యంలో 33కెవి అశ్వారావుపేట, దమ్మపేట, వినాయకపురం, నారంవారిగూడెం ఫీడర్‌ల పరిధిలోని మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ 3ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని పేర్కొన్నారు.

## ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త;**







బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో జరిగిన సమా వేశానికి సీనియర్ పాత్రికేయులు తోకల మోహా న్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బిజ్జెం వెంకటరామిరెడ్డి( సాక్షి), ప్రధాన కార్యద ర్శిగా జి.ప్రవీణ్ కుమార్ ( వెలుగు), కోశాధికారి గా గోడపర్తి రాంబాబు (వార్త ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు గా తోకల మోహన్ రావు, గౌరవ సలహాదారు లుగా కొండారెడ్డి, అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షు లుగా మారుడి చంద్రశేఖర్ రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, రాము, సహాయ కార్యదర్శులుగా గొట్టేముక్కల అన్వేష్ రాజ్, పల్లంటి రమేష్, ఎన్నుకున్నారు.

ఆర్గ నైజింగ్ సెక్రట రీ బర్ల జోష్, ప్రచార కార్యదర్శి తేజవత్ గాంధీ, కమిటీ సభ్యులుగా జక్కిరెడ్డి మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, వీరభద్రచారి, దుద్దుకూరి మురళీకృష్ణ, కందుకూరి శ్రీనివాస చారి, మహేష్ లను ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం: జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తామని నూ తన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జెం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ లు అన్నారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధన, ఇన్సూరెన్స్ ఏర్పాటు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టను న్నట్లు వారు పేర్కొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

**కురవి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**
మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనుకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యవతిరాథోడ్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా పార్టీ జిల్లా నాయకులు బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ బజ్జూరి జ్యోష్ణవెంకట్ రెడ్డిల చేతుల మీదుగా బుధవారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, కృష్ణ, శ్రీనివాస్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేకనే అక్రమ అరెస్టులు



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం 420 మామీలు అమలు చేయలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేసు ్తందని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, వేదాంతపురం మాజీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్, గుర్రాలచెరువు మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్యలను పోలీస్‌లు అరెస్టు చేశారు. ఈ అరెస్టులను బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

## బాలమేళను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎంలు

**అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట, గుమ్మడవల్లి పాఠశాల సముదాయాల్లో జరుగుతున్న బాలమేళ 2025 కార్యక్రమాలను ఆయా కాంప్లెక్స్ హెచ్ఎంలు పి హరిత, వీరేశ్వరరావులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శన, వారి సమార్ధ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సామర్ధ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో రైతు కార్మిక సంఘాల నిరసన



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా మండల కేంద్రం అశ్వారావుపేటలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో రైతు కార్మిక సంఘాల నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లు మార్చడాన్ని ఖండించారు. పార్లమెంట్‌లో ఎంఎస్‌పి చట్టాన్ని అమలు చేయాలని ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. మతతత్వ బిజెపి ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ప్రజల హక్కులను కాలరాసే విధంగా పాలన చేస్తుందని అన్నారు. నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ సలీమ్, కె పుల్లయ్య, జి ప్రభాకర్, బి చిరంజీవి, జి రామకృష్ణ, వగ్గెల అర్జున్‌రావు, పఠాన్ జలాల్, అనల్, అబ్బాస్, చెన్నారావు, రెహ్మతుల్లా, రిజ్వాన, సూర్యకుమారి పాల్గొన్నారు.

## మావోయిస్టుల మరో ఘాతుకం

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసు ఇన్ఫార్మర్ అనే నెపంతో గ్రామస్తున్ని పదునైన ఆయుధంతో మావోయి స్టులు హత్య చేశారు. మృతుడు అరనప్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకారి గ్రామానికి చెందిన హేమల హద్మాగా గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.




## మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




**దమ్మపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు, వంట బిల్లులు, కోడిగుడ్డు బిల్లులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్నభోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులకు వేసవి సెలువుల్లో కూడా వేతనాలు మంజూరి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.10వేల వేతనం ఇవ్వాలని, 5నెలల పిండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో లక్ష్మణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కృష్ణవేణి, నాగమణి, ఈశ్వరమ్మ, మంగ, నిర్మల, రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి




**దమ్మపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా మండల కేంద్రం దమ్మపేటలో రైతు, కార్మిక సంఘాల జెఎసి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అమర్లపూడి రాము, సంకుపాక ధర్మ, పిట్టల అర్జున్‌లు మాట్లాడుతూ మోడీ నియంత పాలనగా తీసుకువచ్చిన చట్టాలను దేశ ప్రజలు ప్రతిఘటించాలని అన్నారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మిర, కర్షకులను కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. దేశవ్యాప్తంగా 13నెలల పాటు పెల్లుబికిన రైతు పోరాటాలను చూసిన బిజెపి ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. దేశం పెట్టుబడి దారులకు, అంబానీ, ఆదాని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా మోడీ సంస్కరణ ఆర్థిక విధానాలు ఉన్నాయని కేంద్రంపై ధ్వజమెత్తారు. కేంద్రం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్‌గా ఉంది తప్ప అట్టడుగు వర్గాలకు, పేదలకు పనికొచ్చే బడ్జెట్‌గా లేదని విమర్శించారు. కార్మికుల మెడకు ఉరితాడులా బిగించే క్రూరమైన చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్యఅని ఈ వైఖరిని ప్రతీ ఒక్కరూ ఎండకట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండూరి వీరబాబు, జగదీష్, మల్లేష్, మంగరాజు, గంగాధర నాగమణి, దాసరి సుజాత, పవిత్ర, అనిల్‌కుమార్, నాగరాజు, హరిబాబు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలానికి రూ.8 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయింపు

## ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

## నాయకురాలు పగడా ల



కారేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వ పాలనలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి మండలానికి ఎస్ టి ఎస్డిఎఫ్ నిధులు 8 కోట్ల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల సొసైటీ డైరెక్టర్ అడ్డగూడ ఐలయ్యలు అన్నారు. సింగరేణి మండలం గిద్ద వారి గూడెం గ్రామంలో బుధవారం మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఈశాల ఛాయా దేవి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైరా నియోజకవర్గానికి ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులు 13 కోట్ల రూపాయలు మంజూరు కాగా పూర్తిగా వెనుకబడిన సింగరేణి మండలం అభివృద్ధి కోసం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిధులు కేటాయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రజా ప్రభుత్వ పాలనలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంవత్సర కాలంలో ఆచరణలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఎలాంటి రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం కంటే నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాన్ని ఆశించి రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. సింగరేణి మండలం లో సుమారు 4000 మంది పైగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని పేర్కొన్నారునిత్యం వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రులందరి సహకారంతో నియోజకవర్గం ను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు సింగరేణి మండలం లో మంజూరి అయినా పనులు వివరాలు ఇలా ఉన్నాయి. రంగురాళ్లబోడు వయా టేకులపల్లి మండలం సాయన్నపేట వరకు అనుసంధానమయ్యే మూడు కిలోమీటర్ల రహదారికి మూడు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఆదేవిధంగాభాగ్యనగర్ తండా నుండి పోలంపల్లి మీదిగా ఇల్లందు సోలార్ వరకు 2.20 నకు 1.70 లక్షలు భజ్య తండా గిద్దవారిగూడెం వరకు 0.800మీ నకు 80 లక్షలు మూడు తండా నుండి ఇట్య తండా వరకు 2 నకు 2 కోట్లు మంజూరయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, టౌన్ కాంగ్రెస్అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్, సట్టువీరభద్రం, గమిడి నరసింహారావు, మాజీ సర్పంచ్ కుర్సంసత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కడియాల సుధాకర్,గుండ్ల జగన్నాధం, తేజవత్ రఘు, అజ్మీర ఈర్య, శ్రీను, వి.గాంధీ,బోడసెట్రాం,రవి, వి. నక్క, భూక్యాసక్రియ, సంగు నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలి

## ఎంపీడీవోకు సూచన

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ జ



కారేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో సురేందర్ కు సూచన ఇస్తూ కళాశాల విద్యార్థులను తరగతి గదిలో ఉండగా చెట్ల కింద కూర్చోబెట్టడం ఏమిటని కళాశాల ఉపాధ్యాయులను ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ప్రశ్నించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారంఓటర్ల జాబితా పై వివరాలను సేకరించి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు..అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులు ఆరు బయట కూర్చొని చదువుతుండడంతో విద్యార్థులను బయటకు ఎందుకు తీసుకొచ్చారని ఉపాధ్యాయున్ని ప్రశ్నించగా గదుల్లో సీసీ కెమెరాలు ఉన్నందున పరీక్షలు జరుగుతుండడంతో బయట స్టడీ హవర్ నిర్వహించామని తెలపడంతో విద్యార్థులను ఎట్టి పరిస్థితిలో బయట కూర్చోబెట్టరాదని శ్రీజ తెలిపారు. గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థులకు ఉపయోగపరంగా ఉండే విధంగా చూడాలని సూచించారు.వర్షాకాలంలో గదులు కురుస్తూ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని,కళాశాల పైస్లాబు ఊడి ఎప్పుడు విద్యార్థులపై పడుతుందోనని భయం గుప్పెట్లో ఉన్నామని ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలిపారు.అనంతరం కళాశాలలోసమీకృత మరుగుదొడ్లను ఏర్పాటుచేసి వాడకలోకి తీసుకురావాలని ఎంపీడీవో సురేందర్ కి సూచించారు.అదనపు కలెక్టర్ వెంట ఎమ్మార్వో సంపత్ కుమార్,ఆర్ ఐ నరసింహారావు,తదితరులు ఉన్నారు.

# తెలంగాణను విస్మరించిన కేంద్ర బడ్జెట్

## బడ్జెట్ ను సవరించాలని ఈనెల 10న హైదరాబాదులో మహా ధర్నా..



కొణిజర్ల ఫిబ్రవరి 05 ప్రభాత వార్త :

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు విమర్శించారు. సిపిఎం కొణిజర్ల మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయం సంక్రాంతి రామచంద్ర భవన్ లో మోత్కూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. కేంద్ర బడ్జెట్ లో వివిధ రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించుకోవటానికి నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాదులో మహా ధర్నా కార్యక్రమం చేపట్టామని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు కనీసం బడ్జెట్లో రూపాయి కేటాయించలేదని, బయ్యారం పరిశ్రమ ఏర్పాటు ఊసే లేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర విభజన వజన సందర్భంగా ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి పూర్తిగా విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ఫిబ్రవరి 10న ఖమ్మం కదిరలి రావాలని కోరారు. సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, కొప్పుల కృష్ణయ్య, దొడ్డపునేని కృష్ణార్జునరావ్, బోయినపల్లి శ్రీనివాసరావు, తాతా పద్మ, కట్టా రాంబాబు, చింతపల్లి ప్రసాదరావు, తాళ్లపల్లి విజయ, భానోత్ హరిచంద్, లింగాల చిన్న దానయ్య,కురెల్లి సరోజని,కావూరి సత్యనారాయణ, షేక్ మహబూబ్ అలీ, మురికిపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ

## భరోసా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

సింగరేణి మండల మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వి సాల



ఛాయాదేవి కుమారుడు రుద్ర కుమార్ మూడవ వర్ధంతి బుధవారం గిద్ద వారి గూడెం గ్రామంలో నిర్వహించగా మండల కాంగ్రెస్ నేతలు పాల్గొని బాధ్యత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వీసాల ఛాయా దేవి కుమారుడు 2022 లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు.ఈ కార్యక్రమం లోరాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాలమంజుల,సొసైటీడైరెక్టర్ అడ్డగోడఐల్లయ్య, జిల్లా నాయకులు గుగులోత్ భీముడునాయక్,,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలాగనిశ్రీను, మాజీ సర్పంచ్ కుర్సంసత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ కడియాల సుధాకర్,గమిడి నరసింహారావు,గుండ్ల జగన్నదాం, సట్టువీరభద్రం, బోడసెట్రాం, భూక్యా సక్రియ,పద్మ,వి.నక్క,తే.రవి. ద్రి.వినోద్, ( గాంధీ, అజ్మీరఈర్య, పొడుగు సత్యం,సంగు నాగయ్య,భూక్యామోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని అధికమించేందుకు ధ్యానమే ప్రధానం

## తల్లిదండ్రుల ఆశయాల అను

## గుణంగా నడుచుకోవాలి



కారేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

విద్యార్థులు మానసిక ఒత్తిడి అధిగమించే క్రమంలో ధ్యానమే ప్రధానమని మోటివేషనల్ స్పీకర్ రాణా ప్రతాప్ అన్నారు మండల కేంద్రమైనకేజీబీవీ సింగరేణి పాఠశాల జూనియర్ కాలేజీ నందు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ తరుపున 9, 10, ఇంటర్ విద్యార్థినులకి కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాస్ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోటివేషనల్ స్పీకర్ రాణప్రతాప్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారని ఆ సమయంలో తీసుకోవలసిన పలు సూచనలను విద్యార్థులకు తెలిపారు. ప్రధానంగా ఆయా సబ్జెక్టులపై దృష్టి సారిస్తూ తెలుసుకున్న అంశాలను రెండు మూడు దఫాలుగా రాతపూర్వకంగా పేపర్ పై రాస్తే గుర్తు ఉంటుందన్నారు.పరీక్ష ఆందోళన విద్యార్థులలో సర్వసాధారణమని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమాయత్తం కావాలన్నారు.పరీక్షా సమయాల్లో, విద్యార్థులు తరచుగా అధిక స్థాయిలో ఒత్తిడిని అనుభవిస్తారు, బాగా రాస్తారో లేదో అనే భయంతో ఉంటారు. ఈ ఒత్తిడి వారి ఆరోగ్యం మరియు విద్యా పనితీరు రెండింటినీ ప్రభావితం చేస్తుంది. అటువంటి ప్రభావాలను తగ్గించడానికి, విద్యార్థులు ప్రశాంతంగా ఉండటంపై దృష్టి పెట్టాలి. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మద్దతు పిల్లలు ఆందోళన భయాన్ని అధిగమించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. తద్వారా వారు తమ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావడానికి వీలు కల్పిస్తుందని పరీక్ష ఆందోళనను అధిగమించడానికి అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని కోరారు. విద్య విషయంలో ఏమైనా సందేహాలు వస్తే ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో వాటిని నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ రూప్నీ సౌజన్య, ఉపాధ్యాయులు బి. అన్నపూర్ణ, టి. విజయలక్ష్మి, రీ. కవిత, బి. కృష్ణవేణి విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిల తుది జాబితా ఖరారు



ప్రకల్లూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిటిసిల తుది ఖరారు జాబితాను ప్రకటించినట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. 2018లో జరిగిన ఎంపిటిసి స్థానాలను బట్టి యధావిధిగా జరుగుతాయని, ఓటర్లు మాత్రం 4 వేల మంది పెరిగారని, అన్ని స్థానాలను బట్టి సవరణలు జరిగాయని ఎంపిడిఓ తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ ఒక వేళ జరిగితే సవరణలో ఉంటాయని తెలిపారు. తాళ్ళూరు, చంద్రుపట్ల, ముచ్చవరం, బత్తులపల్లి, చెన్నూరు ఒకటి, చెన్నూరు రెండు, పేరువంచ, మర్లపాడు, లింగాల, కల్లూరు 3, కల్లూరు 1, నారాయణపురం, కల్లూరు టూ చిన్నకోరుకొండి, పుల్లయ్య బంజర మొత్తం 18 ఎంపిటిసిలను పాత స్థానాల్లోని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కల్లూరును మున్సిపాలిటీ ప్రకటిస్తే స్థానాల్లో మార్పులు చేర్పులు ఉంటాయని ఎంపిడిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాంబశివుడు, ఎస్సై హరిత, టిడిపి నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నీళ్ళ కోసం కిష్టయ్య బంజర్ ఎస్సీ కాలనీ వాసుల కష్టాలు - ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన



ప్రకల్లూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామపంచాయితీ ఎస్సీ కాలనీలో సంవత్సరం నుంచి నీళ్లు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కనీసం హ్యాండ్ బోర్ లేక నీళ్లు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలో తెలియక నీళ్ల కోసం ఎదురుచూస్తున్నామని ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను స్పెషల్ ఆఫీసర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సెక్రటరీకి చెబితే గత సర్పంచ్, సెక్రటరీ గ్రామ పంచాయితీలో ఉన్న నిధులన్నింటిని ఖాళీ చేసి వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా నీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాలపల్లి రమేష్, పెరుమాళ్ళపల్లి దాసు, వాడపల్లి లిల్లిన్, వాడపల్లి మహేష్, సురేష్, కాశిమళ్ళ ప్రవీణ్, జంగం మారయ్య, వాడపల్లి యూస్సీ, రజని, పెరుమాళ్ళ సుశీల, రాంబాబు, కృష్ణ, వాడపల్లి శ్రీను తదితరులు నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

తల్లాడ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం అని సిపిఎం మండల కార్యదర్శి



ఆయన నాలరామలింగేశ్వరరావు ఖండించారు. స్థానిక మండల కేంద్రంలో ఉన్న సర్పంచ్‌లు తమ పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నిర్ణయం మేరకు హైదరాబాద్ బయలుదేరిన తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టుల చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గపు చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని తక్షణమే సర్పంచ్‌ల సమస్యలను జాప్యం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆలయ నిర్మాణానికి రూ లక్ష,11, వేలు విరాళం

సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకా పూరి కాలనీ ఏడో వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి ఆలయ కమిటీ వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ నరుకుల్ల శ్రీనివాసరావు భార్య మమత చిరంజీవులు గగన్ సాత్విక్ తల్లిదండ్రులు శ్రీరాములు వెంకటమ్మ లు ముందుకొచ్చి బుధవారం రూ1,11,116 లో విరాళంగా ఆలయ కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. వీరితో పాటుగా గరిడేపల్లి నాగార్జున భార్య వెంకటేశ్వరమ్మ చిరంజీవిలు సాయి మణికంఠ అవర్ణ ( స్వర్గీయ అన్నపూర్ణ జ్ఞాపకార్థం) ఆలయ నిర్మాణానికి రూ58,116 లు విరాళంగా కమిటీ బాధ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆలయంలోని గర్భాలయంలో స్వామి వారి పాదాల కింద రాతిపీఠం ఏర్పాటు చేసేందుకు రూ 25,116 లు అనుమోలు సురేష్ కుమార్ దంపతులు విరాళంగా ఆలయ కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి ఆర్థికంగా విరాళం అందజేసిన పై కుటుంబ సభ్యులకు వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ ఆలయ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రములతో వారిని సత్కరించడం జరిగింది.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న డిసిసిబి డైరెక్టర్" గొర్ల"



సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాత వార్త

సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు అత్యంత సన్నిహితులు డిసిసిబి డైరెక్టర్ కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గొర్ల సంజీవరెడ్డి గులాబీ జెండాకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేంసూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద చేతుల మీదుగా మూడు రంగుల జెండాను కప్పుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే సండ్రకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ ఆ పార్టీలో రాజకీయంగా తిరుగులేని నాయకుడిగా చలామణి అవుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సండ్ర గెలుపు కోసం హె ట్రో డ్రగ్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డి తో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించిన నాయకుడుగా వెలుగొందారు. కందుకూరుసొసైటీ అధ్యక్ష పదవి సైతం ఈ నెల 15వ తేదీతో ముగుస్తుండటంతో గొర్ల సంజీవరెడ్డి రాజకీయ వ్యూహాత్మకంగా అధికార కాంగ్రెస్ పార్టీలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో లాంఛనంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు ఉడత నేను అప్పారావు పాల్గొన్నారు.

## తెలంగాణ కులగణన దేశానికి దిక్సూచి

కామేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించటం హర్షనీయమని మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య బుధవారం అన్నారు.తెలంగాణ కులగణన దేశానికే దిక్సూచి అన్నారు. .వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం టికెట్లు కేటాయించడం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి సాక్షాత్తూ అసెంబ్లీలో ప్రకటించటం గర్వకారణమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కులగణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంను స్వాగతిస్తూ ఆనందోత్సవంతో గురువారం కొత్త లింగాల క్రాస్ రోడ్డులో ఉదయం 9గంటలకు సంబురాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## రాష్ట్ర స్థాయి పోలీస్‌క్రీడల్లో విజయం. బంజర్ పోలీస్‌స్టేషన్ సిబ్బందికి పతకాలు



పెనుబల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన మూడవ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల నందు వివిం. బంజర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్‌కె. మజీద్‌పాషా షార్ట్‌పుట్ విభాగం నందు బంగారు పథకం, కానిస్టేబుల్ బి. వెంకటేశ్వరరావు హ్యాండ్ బాగ్ విభాగం నందు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని ఖమ్మం పోలీస్ కమీషనర్‌తో పాటు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై కె. వెంకటేష్, సత్తుపల్లి రూరల్ సిఐ ఎంఎల్. ముత్తిలింగయ్య తదితరులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్‌పై నిరసనగా బడ్జెట్ కాగితాలు దగ్ధం




పెనుబల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేస్తూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన పెనుబల్లిలో బడ్జెట్ కాగితాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చలమాల విఠల్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు గాయం తిరుపతిరావులు మాట్లాడుతూ బడ్జెట్ నిరుపేదలకి కాదని, అంబానీ, ఆదానీలకు లక్షల కోట్లల్లో ప్రజల సొమ్ముని దోచిపెట్టేలా ఉందన్నారు. బిజెపి పాలన ప్రజలకు ప్రమాదకరంగా మారుతుందన్నారు. బిజెపి ఎంపిలు, కేంద్ర మంత్రులపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు కూడా రాబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చలమాల నరసింహారావు, నల్లమల అరుణ ప్రతాప్, కిలక రామచంద్ర, అంబోజు బుద్దయ్య, మిద్దే స్వామి, కడియం రాజు, దుర్గయ్య, చెన్నారావు, కృష్ణ, అన్నపురెడ్డిపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

కామేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన బండిపాడు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది బండిపాడులో ఈసం జ్యోతి కిరాణా షాపులో అక్రమంగా మద్యంను విక్రయిస్తున్నారని సమాచారంతో కిరాణా షాపులో 2 అట్టపెట్టెలలో మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తుండగా వారి కుటుంబ సభ్యులైన ఆలం వెంకటేశ్వర్లు, ఆలం తిరుప తమ్ము, మేఘన, బింధు, సింధు, భువనేష్, సతేశ్వరిలు వారి విధులకు ఆటంకం కలిగించారు.ఎక్సైజ్ సిబ్బందిని నెట్టి చంపుతామని బెదిరించారు. సీజ్ చేసిన మందు బాటిళ్ళను వదిలి వెళ్ళకపోతే పెట్రోల్ పోసుకొని తాము చనిపోతామని బెదిరించారని ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మీ పోలీస్ స్టేషన్‌లో బుధవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి పని చేసింది





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, ఆమేరకు కాం గ్రెస్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి అసెంబ్లీలో అందరూ తీర్మానం చేసి నిరూపించారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య వెల్లడించారు. 4వ తేదీ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని ఆయన అభివర్ణించారు. బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ గతంలో ఏనాడు సామాజిక సర్వే జరగలేదని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఏకసభ్య కమీషన్ వేసి నాలుగు అంశాలు పొందు పర్చిందని ఆయన అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన స్పూర్తిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి మండలి ముందుకు తీసుకు పోతున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ అసెంబ్లీలో ఏబిసి వర్గీకరణ చేయడం గొప్ప శుభపరిణామమని ఆయన అన్నారు. క్రిమిలేయర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించిందని ఆయన చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందని ఆయన చెప్పారు. ఏబిసి వర్గీకరణ చేస్తానని బిజెపి మాట తప్పిందని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, ఇతర మంత్రులకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం

తరుపున కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ కోసం పోరాడి అమరులైన వారికి శ్రదా ్ంజలి తెలిపారు. అలాగే, కాంగ్రెస్ ఎస్సీ సెల్, బిసి సెల్ నాయకులు పరస్పరం స్వీట్లు తినిపించుకుని ఆనందోత్సా వాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిసి అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నాయకులు మక్తాల రామకృష్ణ, కుక్కల నరేష్, రమేష్, రుషికేష్, పెద్దపాక సైదులు, గుడిపాటి ముక్కంటి, మోరం మల్లయ్య, మారగాని అంజయ్య, ఎస్కే మాధార్ సాహెబ్, గుండెపోగు శ్రీను, రవి, ప్రసాదు, సత్యం, బండి కరుణాకర్ తదితరలు

# పేదలు అందరికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందించాలి

## -బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా







**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో సంభందం లేకుండా ప్రభుత్వం పేదలు అందరికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ధర్నా నిర్వహించారు. బడ్జెట్ పత్రాలను వారు కాల్చి దగ్ధం చేసారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వారు నినాధాలు చేస్తూ ఆంధోళన నిర్వహించారు. అంతకు ముందు మండల సిపిఎం కార్యాలయం నందు జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలు అందరికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందించే విషయంలో ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడంలో లబ్ధిదారులను కుదించేందుకు చేసిన కుట్రలో భాగమేనని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల పై వ్యవసాయ కూలీలు, కార్మికులు, రైతులు ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, నాయకులు పెద్దపాక మల్లేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, పొట్టపింజర వెంకటేశ్వరు , కొలికపొంగు వెంకటనర్స య్య, వెంకటప్పయ్య, బొడ్డు ఆంజనేయులు, గుడిపూడి వెంకటేశ్వర్లు, సామాల మల్లిఖార్జున్‌రావు, పెద్దపాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**చర్ల, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా విభజిస్తూ ఉభయ సభల్లో ఆమోదం తెలపడం రాజ్యాంగాన్ని అవమానించడంగానే తాము భావిస్తున్నామని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, జిల్లా కోకన్వీనర్ ఏడెల్లి గణపతి అన్నారు.ఎస్సీలను మూడు భాగాలుగా విభజిస్తూ జస్టిస్ షమీమ్ ఆక్తర్ ఆధ్వర్యంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి వర్గీకరణ అమలుకు ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చర్ల భద్రాచలం ప్రధాన రహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను మాల మహానాడు నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, కో కన్వీనర్ ఏడెల్లి గణపతి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రధానంగా చేసుకొని కమిషన్ నియమించడమే కాక, కమిషన్ ఇచ్చిన నివేదికను ఉభయ సభల ద్వారా ఆమోదించడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ బోళ్ల వినోద్, భద్రాచలం డివిజన్ నాయకులు తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ,కుప్పాల నిరంజన్, కొంగూరు ప్రదీప్, మంచాల రవీందర్, చింతల శ్రీను, సిద్ధి రమేష్, చింతల నాగేంద్ర, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు, పదవి గ్రహీతలకు ఘనసన్మానం



**చర్ల, ప్రభాతవార్త :**
ఇటీవల గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన మీకోసం మేమున్నాం టీం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన డా.జీ.ఎస్.ఎస్.సుదర్శన్ రావులకు బుధవారం చర్ల మండలం కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో పౌర సన్మాన కమిటీ వారిచే ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. అలాగే చర్ల మండల వాసి భగవద్గీతలోని 18 అద్యాయాల శ్లోకాలు చెప్పి వరల్డ్ రామాయణ చాంపియన్షిప్ 2024 సాధించిన గురుదేవ్ విద్యాలయం 5 వ తరగతి విద్యార్థి మీసాల సన్విత్ కుమార్, గాయకుడు ఘంటసాల అవార్డు గ్రహీత గాదె సుధాకర్ లను పౌర కమిటీ సభ్యులచే సత్కరించడం జరిగింది. కార్యక్రమ ప్రారంభ ప్రార్థనాగీతం కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించిన గురుదేవ్ విద్యాలయం విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 500/600 మంది చర్ల మండల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేయడం జరిగింది..




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# రిపోర్టర్ రమణ కుటుంబానికి నాయకుల పరామర్శ



**కూసుమంచి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండల రిపోర్టర్ దేవులపల్లి రమణ తండ్రి శివరామయ్య శర్మ ఇటీవల అకాల మరణంపొందిన విషయం పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు బుధవారం కూసుమంచి మండలకేంద్రంలోని రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు శివరామయ్య శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేతో పాటు మండలనాయకులు, స్థానిక నాయకులు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



**కూసుమంచి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)**
: ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కూసుమంచి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



తుమ్మల నాగేశ్వరరావుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. బుధవారం మండలకేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, యడవల్లి ముత్తయ్య. బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని పనిని ఎంతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి హయాంలో పరిష్కారం చూపిందని తెలిపారు. అందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో మండలనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారిణి త్రిషకు అందిన రాష్ట్ర ప్రభుత్వ సత్కారం

**-రూ.కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**-అంతర్జాతీయ క్రికెట్ క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించిన సీఎం**

**-త్రిషకు దక్కిన గౌరవం పట్ల భద్రాద్రి వాసుల్లో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*





మహిళల అండర్ 19 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచి టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంకు చెందిన క్రికెట్ క్రీడాకారిణి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ సత్కారం లభించింది. ప్రోత్సాహకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రూ.కోటి నజరానా ప్రకటించారు. మలేషియాలో జరిగిన మహిళ అండర్ 19 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో గొంగడి త్రిష, తన తండ్రి గొంగిడి రామిరెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో భారతదేశం తరపున మరింతగా



రాణించాలని, భారతదేశం, తెలంగాణ రాష్ట్రం పేరు చాటిచెప్పాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. త్రిషకు కోటి రూపాయల బహుమతిని ప్రకటించిన సీఎం అలాగే, అండర్ 19 ప్రపంచ కప్ టీం సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి రూ.10 లక్షలు, టీం హెడ్ కోచ్ నౌషీన్ అల్ ఖదీర్, ట్రైనర్ షాలినిలకు రూ.10 లక్షల చొప్పున బహుమతిని ప్రకటించారు. త్రిషను సత్కరించిన వారిలో సీఎంతో పాటు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాంనాయక్, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.

ఈ సందర్భంగా భద్రాచలం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గొంగిడి త్రిషకు రూ.కోటి నజరానా ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలంకు చెందిన యువతి గొంగడి త్రిష నిరూపించిందని, అలాగే తమ బిడ్డలను లక్ష్యాల వైపు నడిపించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో...త్రిష తండ్రి రామిరెడ్డి కుటుంబం కళ్లకు కట్టినట్లు చూపించిందని, నేటి యువతకు త్రిష మార్గదర్శకమని తెలిపారు. భవిష్యత్తులో త్రిష మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భద్రాచలంలో త్వరలో త్రిష అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిస్తున్నారు.



## ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:*



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎప్పటి కప్పుడు నైపుణ్యాలకు పదును పెట్టడం ద్వారా తమ కెరియర్లో ఉద్యోగ అవకాశాల ను అందిపుచ్చుకోవడానికి సి. ఎస్.ఆర్ బాక్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. కళాశాల అవగాహానా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సదస్సులో సంస్థ ప్రతినిధితో అవగాహనా ఒప్పందం తో పాటు విద్యార్థులకు ఓరియంటేషన్ అందించారు. గత 9 సంవత్సరాలుగా జరుగుతున్న సంస్థ కార్యక్రమాలను తెలపడంతో పాటు విద్యార్థులకు సంస్థ అందించే శిక్షణా విధానాన్ని వివరించారు. తమ విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను ఉచితంగా అందించగలమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వ్యాపించి ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ ఖమ్మంలో తమ కళాశాలకు అవకాశం అందించటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని నైపుణ్యాభివృద్ధి చెందాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.జి. రాజ్ కుమార్ సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ సీనియర్ ఎంగేజ్ మెంట్ అసోసియేట్ రాజగోపాల్ నాయుడుతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, రవీంద్ర బాబు, శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు అమిత్ బింధాజ్, స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

*ఖమ్మం , ఫిబ్రవరి 05, ప్రభాత వార్త :*



నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. బుధవారం నగరంలోని టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు. మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ



తిరిగి కావాల్సిన మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. మహిళలకు స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో వృత్తి శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ నిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు. ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కేవలం శిక్షణ వరకే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుందని అన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యు. / ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మెమెంటోలను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ, ఉపాధి అవకాశాల మెటీరియన్ ను అందించారు. వరుసగా రెండోసారి కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్నందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు, శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి, స్పందన, హిమ బిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మోనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

